RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



05 మార్చ్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:235

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ పథకం కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర ఆహార పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం, తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర మంత్రి కి వివరించి, గతంలో మంజూరు చేసిన 4 వేల మెగావాట్ల ఉత్పత్తి అనుమతులను పునరుద్ధరించాలని కోరారు.



ముఖ్యమంత్రి గారు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి గారిని కలిసి రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ అంశాలను వివరించారు. భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద మే 2021 నుంచి మార్చి 2022 వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని అందుకు సంబంధించిన బకాయిలు విడుదల చేయాలని చెప్పారు.

జూన్ 2021 నుంచి ఏప్రిల్ 2022 వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

## హైదరాబాద్ నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ పూర్తి సహకారం: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

### బేగంపేట్ సర్కిల్ లో రూ. 59.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 04: నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్ని విధాల సహకారాన్ని అందిస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బేగంపేట్ సర్కిల్ లో రూ. 59.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఎంపి ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. మోండా మార్కెట్ డివిజన్ లో మూడు స్థలాల్లో రూ. 32.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, ఈస్ట్ మారేడ్ పల్లిలో రూ. 25.50 లక్షల వ్యయంతో వి.డి.సి.సి రోడ్డు వేయడం, జీహెచ్ఎంసీ నర్సరీకి కార్బింగ్ అందించడం, ఈస్ట్ మారేడ్ పల్లిలో రూ. 1.40 లక్షలతో జీహెచ్ఎంసీ పార్కు-2 కాంపౌండ్ వాల్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గత ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ప్రజా పాలన ప్రభుత్వం గత నాలుగు నెలల్లో జీహెచ్ఎంసీకి 700 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నగర ప్రజల తరపున, జీహెచ్ఎంసీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని జోన్లలో అభివృద్ధి పనులకు గాను ప్రతి జోన్ కు రూ. 25 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ దీపిక, డిప్యూటీ కమిషనర్, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం.

**కార్యకర్తలే పార్టీ కి ఆయువు పట్టు..**
**కార్యకర్తలను గౌరవించుకుందాం..**
**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి...**
**నాయకులు ప్రజలతో మమేకమవ్వండి...**
**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటండి...**
**ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్..**
**గాంధీ భవన్ లో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం..**
**మంత్రులు, ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్యనేతలతో కలిసి**
**పాల్గొన్న నీలం మధు ముదిరాజ్..**

**మెదక్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి :-** కార్యకర్తలే పార్టీ కి ఆయువు పట్టని, కార్యకర్తల శ్రమతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని కాంగ్రెస్ నాయకులకు శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.



ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్ మంత్రులు దామోదర్ రాజ నరసింహ,కొండ సురేఖ, మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్, ఆంజనేయులు గౌడ్, మరియు ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి , ముఖ్య నేతలతో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి వచ్చామన్న విషయాన్ని నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా నిలబడుతూ సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలన్నారు.నాయకులు హైదరాబాద్ నుంచి కదిలి క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.నాయకులంతా విబేధాలు పక్కన పెట్టి కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.



అనంతరం నీలం మధు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పార్టీ పెద్దలు సూచననలకనుగుణంగా ముందు కు వెళ్తామన్నారు. కార్యకర్తలను గౌరవిస్తూ వారి ప్రతి కష్టసుఖాల్లో అండగా నిలబడి కడుపులో పెట్టి చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఇప్పటికప్పుడు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చరవేస్తూ ప్రణాళిక బద్ధంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో మెదక్ పార్లమెంట్ పరిధిలో సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు నియోజకవర్గ ఇంచార్జిలు, డీసీసీ ప్రెసిడెంట్లు,ఆఫీస్ బేరర్లు, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య తోనే కురుమల బతుకుల్లో వెలుగు

### బండారు దత్తాత్రేయ హర్యాన గవర్నర్

### గొంగడి పరిశ్రమలు మిషన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటా

### మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు





**కొమురవెల్లి మర్చి 04 ప్రజబలం:** చదువుతోనే కురుమల జీవితాల్లో వెలుగులు నిండుతాయని బండారు దత్తాత్రేయ హర్యాన గవర్నర్ అన్నారు కురుమ రిజర్వేషన్ పోరాట సమితి కొండపోచమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవాలి, ప్రతి ఒక్కరు ఎదగాలని చదివే అందరికీ లక్ష్యంగా మారాలన్నారు. కష్టజీవులుగా ఉన్నా మనము కష్టమైనా చదువును వదలొద్దని అదే మనల్ని సరైన లక్ష్యానికి చేరవేస్తుందన్నారు. అందుకు కొమరవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శాలువాతో సన్మానం అనంతరం కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తన పూర్వికుల నుండి కొండపోచమ్మ అమ్మవారిని ఇంటిదేవునిగా పిలుస్తున్నామని గతంలో తెలంగాణ కొరకు ఇక్కడ మొక్కుకున్న మొక్కులను ఆయన గుర్తు చేశారు. కొండపోచమ్మ అమ్మవారి వద్ద టీటీడీ బోర్డు ద్వారా ఫంక్షన్ హాలు గెస్ట్ హౌస్ మంజూరు చేపించాలని స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ కురుమలకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో గొంగడి పరిశ్రమలు మిషన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉండ పోచమ్మ అమ్మవారి ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు తన ఎంపీ నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధిలో తాను ముందుండి పని చేస్తామన్నారు. ఉన్ని తో తయారు చేసే వస్త్రాలను కేంద్ర బలగాలకు హాస్పటల్ కు రైల్వే లకు ఇచ్చే వస్త్రాలను గొంగళ్ళ పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి చూపించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారు చాలా మహిమగల అమ్మవారు అని ఇక్కడ కోరిన కోర్కెలు తీర్చే ఇంటి ఇలవేల్పుగా లక్షలాదిమంది భక్తిప్రపత్తులతో దర్శించుకునే తెలంగాణలో అతి ముఖ్యమైన దేవాలయం కొండ పోచమ్మ అని టీటీడీ ద్వారా ఫంక్షన్ హాల్స్ దేవాలయ అభివృద్ధి కొరకు ఎంపీ నిధులు కేంద్ర నిధులు తో దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వకుండా అమ్మవారిని మోసం చేశారన్నారు. కెసిఆర్ మనసుల్ని కాదు దేవుళ్లను మోసం చేసిన వారిలో నిలిచిపోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కురుమ సంఘం నాయకులు పెద్దపురం నరసింహ, మాజీ సర్పంచ్ రమేష్ పులి బాలచంద్రం, కుల బీరయ్య సిద్దల రవి ,సంఘపు అనిల్, కామల్ల భూమయ్య, రాజు, బింగి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

05 మార్చ్ 2025 బుధవారం

# తిరోగమనంలో తరిస్తున్నామా?

జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్ (అలహాబాద్)లో మహా కుంభమేళా, ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం జరిగింది. మీడియా దేనికి ఎంత ప్రచారమిచ్చింది? కుంభమేళాకు ఇచ్చిన ప్రచారంలో వెయ్యో వంతైనా శాస్త్ర విజ్ఞానం, మూఢవిశ్వాసాలు సంబంధిత లాభనష్టాల గురించి పాఠకులు, వీక్షకులకు చెప్పిందా? కుంభమేళా స్నానాలకు- ప్రవచనాలకు ఎక్కడలేని ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వం చెబుతున్నదాని ప్రకారం 66 కోట్ల మంది గంగ, యమున, అంతర్వాహిని అని చెబుతున్న సరస్వతి నది త్రివేణీ సంగమంలో మునకలేసి స్నానాలు చేశారు. అమెరికా చాట్ జిపిటి, చైనా డీప్ సీక్‌లో మునిగి తేలుతుంటే మనం గంగలో మునకలేస్తున్నాం. మన వారు డీప్ సీక్ రూపొందించలేక పోవటానికి మన దేశాన్ని విదేశీ పాలకులు ఆక్రమించుకోవటమేనంటూ ఆర్ఎస్ ఎస్ పత్రిక ఆర్గనైజర్‌లో మత కోణాన్ని జోడించి విశ్లేషణ చేశారు. వేదాల్లోనే అన్నీ ఉన్నాయష అని లొట్టలు వేసుకుంటూ చెబుతారు. గత పది సంవత్సరాలుగా పురాణాల్లో చెప్పిన పుక్కిటి కబుర్లను వల్లె వేస్తున్నారు. మన దేశంలో ఎప్పుడో అవయవ మార్పిడి జరిగిందనటానికి వినాయకుడికి ఏనుగు తొండం అమర్చటమనీ, కృత్రిమ గర్భం ద్వారా జన్మించిన పిల్లలకు ఉదాహరణ కౌరవులనీ, ఎంత మంది ఎక్కినా ఒకరికి చోటుండే పుష్పక విమానాలను రూపొందించారని కాకమ్మ కబుర్లు చెబుతున్నారు తప్ప వేదాల్లో ఉన్నవాటిని వెలికి తీసింది లేదు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని మన రాజ్యాంగం నిర్దేశించగా దానికి విరుద్ధంగా సిలబస్ నుంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించారు. మనుషులు బ్రహ్మ ముఖం, కాళ్లు చేతులు, ఇతర భాగాల నుంచి పుట్టారని టీచర్లు చెప్పాలన్నమాట. ఎలాంటి వారి చేతుల్లో చిక్కుకున్నాం! రాజ్యాంగాన్ని దెబ్బ తీయటం అంటే ఇదే. ఇలాంటి పాలకులు సైన్సు గురించి జనానికి ఎందుకు బోధిస్తారు? పరిశోధనలకు నిధులు ఎందుకు కేటాయిస్తారు? నేషనల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రిసర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని 2005లో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు జాతీయ సైన్సు సలహా మండలి సిఫార్సు చేసింది. 2008లో ఆమోదం తెలిపారు. ఆ మేరకు ఒక చట్టాన్ని చేశారు. తరువాత మోడీ సర్కార్ అనుసంధాన్ నేషనల్ రిసర్చ్ ఫౌండేషన్ (ఎన్.ఆర్.ఎఫ్) పేరుతో 2023లో ఒక చట్టాన్ని తెచ్చింది. అంతకు ముందు ఎన్ని కబుర్లు చెప్పినా ఇక చూడండి అంటూ 2023 నుంచి 2028 కాలంలో 50 వేల కోట్ల రూపాయలతో పరిశోధనలు చేపడతామని చెప్పారు. ఈ మొత్తాన్ని సమీకరించేందుకు ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. 70 శాతం నిధులు ప్రైవేట్ రంగం నుంచి సేకరిస్తామన్నారు. దీనికి ప్రధాన మంత్రే అధ్యక్షత వహిస్తారు. త్వరలో దేశాన్ని అమెరికా, చైనాల సరసన నిలబెడతామంటున్నారు. మహానుభావులు ఊరికే కబుర్లు చెప్పకూడదు కదా! ఆ స్థాయికి చేరటానికి ఒక మార్గం పరిశోధనా రంగానికి పెద్ద మొత్తంలో కేటాయించాలి. ప్రపంచంలో ఈ కేటాయింపు జిడిపిలో సగటున రెండు శాతం ఉంది. మన దేశంలో 2009-10లో గరిష్టంగా 0.82 శాతం ఉండగా అది మోడీ అధికారానికి వచ్చేనాటికి 0.7 శాతానికి తరువాత 2024-25 ఆర్థిక సర్వే పేర్కొన్నదాని ప్రకారం 0.64 శాతానికి దిగజారింది. ఎన్.ఆర్.ఎఫ్ ద్వారా ఐదేళ్లలో ఏడాదికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా 2023-24లో రూ.2,000 కోట్లు కేటాయించి తరువాత దాన్ని కేవలం రూ.258.6 కోట్లకు సవరించారు. వీరు దేశాన్ని ఉద్ధరిస్తారు, యువ పరిశోధకులను ప్రోత్సహిస్తారని ఆశించి భజన చేయాలి.చైనాను త్వరలో అధిగమిస్తామని, ప్రపంచ వస్తు ఉత్పత్తిదారుగా మారతామని కొంత మంది చెబుతుంటారు. మంచిదే, కానీ ఆచరణ ఏమిటన్నది ప్రశ్న.1990 దశకంలో భారత్-చైనా రెండూ కూడా పరిశోధనలకు జిడిపిలో కేటాయించిన మొత్తం 0.7 శాతమే. కానీ నేడు చైనా 2024లో 2.68 శాతం ఖర్చు చేసింది. 2025-26 మన కేంద్ర బడ్జెట్ డాలర్లలో 584 బిలియన్లు కాగా 2024లో చైనా ఒక్క పరిశోధనకు ఖర్చు చేసిన మొత్తమే 496 బిలియన్ డాలర్లు. అర్థం అవుతోందా! కేంద్ర ప్రభుత్వం 2024 నవంబరు 29న పార్లమెంటులో వెల్లడించిన సమాచారం ప్రకారం పది సంవత్సరాలలో మన పరిశోధన ఖర్చు జిడిపిలో 0.6-0.7 శాతం మధ్య ఉండగా ఇజ్రాయిల్ 5.4, అమెరికా 3.5 శాతాల చొప్పున ఖర్చు చేస్తున్నాయి. మా తాతలు నేతులు తాగారు. కావాలంటే మా మూతులు వాసన చూడండి అన్నట్లు కబుర్లు చెబితే దేశం ముందుకు పోదు. అన్నీ నెహ్రూయే చేశారు అని చెప్పే పెద్దలు పరిశోధనకు నిధులు పెంచకుండా ఎవరు అడ్డుకున్నారు?

పోనీ మన దేశం పరిశోధనలకు దూరంగా ఉందా అంటే లేదు. గోమూత్రంలో బంగారం ఎంతుంది, పేడలో ఏముంది అంటూ శోధిస్తున్నారు. సంఘపరివార్ భావజాలానికి అనుగుణంగా ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు జన్యు పరిశోధనలు చేసి దేశంలో ఉన్న జనాభాలో 'శుద్ధమైన జాతి' ఏదో తేల్చేందుకు 2022లో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ నిధులు ఇస్తున్నదనే వార్తలు వచ్చాయి. ఇది ప్రమాదకరమని, విరమించాలని జన్యుశాస్త్ర నిపుణులు, చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలు 120 మంది నాడు కేంద్రానికి లేఖ రాశారు. జన్యు చరిత్రను తెలుసుకోవటం అనే కారణాన్ని ప్రభుత్వం చెప్పింది. వివిధ ప్రజా సమూహాల నుంచి గతంలో డిఎన్ఏలను సేకరించి చేసిన విశ్లేషణ ప్రకారం అనేకవాటి సమ్మిళితం అని తేలింది. ఫలానా జన్యువులు ఉన్నవారు పరిశుద్ధులు అంటే మిగతావారిని అవమానించే తీర్పు తప్ప సైన్సు కాదు. ఇలాంటి గురువుల శిష్యులు చేస్తున్నదేమిటి? సంఘపరివార్ ఏర్పాటు చేసిన అనేక సంస్థలలో ఆరోగ్యభారతి ఒకటి. అది గర్భ విజ్ఞాన సంస్కార్ పేరుతో ఒక ప్రాజెక్టు నడుపుతున్నది. ఆజానుబాహులు, మంచి రంగు, రూపుతో ఉండే పిల్లలను పుట్టిస్తామని అబద్ధాలు చెప్పుకుంది. గుజరాత్‌లో మొదలెట్టి దేశమంతటా దీన్ని విస్తరించేందుకు తలపెట్టారు. అనేక చోట్ల ఈ మేరకు సభలు, సమావేశాలు కూడా నిర్వహిస్తుంటారు. జర్మన్ హిట్లర్ ఆర్య జాతి ఉత్తమమైనదని చెప్పినట్లుగానే ఉత్తమ హిందూజాతిని, హిందూ దేశభక్తులను రూపొందించేందుకు ఈ ప్రయత్నాలని జనాలను నమ్మిస్తున్నారు. జర్మన్ కాని సైన్సు పుస్తకాలను 1933లో నాజీలు తగులబెట్టారు. వాటిలో నాజీల భావజాలానికి వ్యతిరేకంగా ఉన్నవాటితో పాటు యూదు రచయితలు రాసినవి ఉన్నాయి. మన దేశంలో అలాంటి ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల నెల్లూరులో సింహపురి పుస్తక మహోత్సవంపై దాడి చేయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. అక్కడున్న ప్రజలే వారిని తిప్పికొట్టారు. తిరుపతి పుస్తక మహోత్సవంలో కాషాయ మూకలు దాడులకు పాల్పడ్డాయి. అలాగే విశాలాంధ్ర స్టాల్ మీద దాడి చేశారు. చాలా సంవత్సరాల క్రితం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం మీద దాడి చేశారు. చరిత్రలో యంత్ర విధ్వంసకుల గురించి చదివాం. కొన్నింటిని నాశనం చేస్తే తరువాత వేలాది యంత్రాలు వచ్చాయి, వస్తాయి. అలాగే పుస్తకాలను అడ్డుకుంటే భావజాల వ్యాప్తి ఆగుతుందా? పురాతన తక్షశిల విద్యాకేంద్రాన్ని ధ్వంసం చేసినంత మాత్రాన మన దేశంలో భావజాల వ్యాప్తి ఆగిందా! అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపాలని చూసే బాపతు గురించి వేరే చెప్పాలా? ఇలాంటి వారు అజ్ఞానాన్ని తప్ప విజ్ఞాన శాస్త్రాలను ప్రోత్సహిస్తారా? పరిశోధన, అభివృద్ధికి నిధులు కేటాయిస్తారా? దేశాన్ని మధ్యయుగాల నాటికి తప్ప ముందుకు తీసుకుపోతారా ?

## మానవత్వం పరిమళించిన వేళ, సి పి ఆర్ తో ప్రాణం పోసిన డా వేణుగోపాలకృష్ణ



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..**రాత్రి 11.30 నిముషాలకు నిర్మల్ శివాజీ చౌక్లో ద్విచక్ర వాహనం పై నుండి ఒక వ్యక్తి కింద పడి పోయారు.జనం గుమి గూడి చూస్తే, ప్రాణం లేదని నిర్ధారించారు.అటుగా వెళ్తున్న నిర్మల్

ప్రభుత్వ వైద్యులు డా. వేణుగోపాలకృష్ణ అక్కడికివచ్చి, పరిస్థితి.తెలుసుకుని 108 అంబులెన్స్ కి ఫోన చేసి,వెంటనే పడిపోయిన వ్యక్తిని పరీక్షించి,చివరి అశగా కార్డియో పల్మనరీ రెసెసిటేషన్ (సి పి ఆర్) అనగా గుండె, ఊపిరితిత్తులను ప్రేరేపించి,ఉత్తేజ పరిచారు.అలా ప్రాణ వాయువు అందేలా చేశారు. కాళ్లు, చేతులు,కళ్లు కదల్చడం వలన కొంత ఆశ మొదలైంది.

ఈ లోగా అంబులెన్స్ వచ్చింది.డా. వేణుగోపాలకృష్ణ తనే స్వయంగా ఆంబులెనసు లో తీసుకెళ్లి చికిత్స చేశారు.ఆ వ్యక్తి పేరు రాకేష్, ఇద్గాన్ కి చెందిన వాడు గా గుర్తించారు. తలకు బలమైన గాయం,మెదడులో రక్తనాళలు చిట్లి, స్పృహ కోల్పోవడం వలన,అతన్ని నిజామాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. మెదడుకు శస్త్రచికిత్స చేశారు.ప్రాణం నిలిచింది.డాఎం వేణు గోపాలకృష్ణ స్వయంగా నిజామాబాద్ ఆసుపత్రికి వెళ్లి.ఐ సి యు.లో రాజేష్ ని చూసి,కుటుంబ సభ్యులు,మిత్రులను కలిశారు.డా? వేణుగోపాలకృష్ణ కాపాడిన ప్రాణం. అంటూ,తల్లి,సోదరి, స్నేహితులు ఎంతో సం ఆర్ద్రత తో ప్రణమిల్లారు..

మానవత్వం,వైద్యం రెండూ కలిపి ప్రాణం నిలబెట్టిన డా. వేణు గోపాలకృష్ణ మానవాళికే గర్వకారణం.అమ్మ సుజాత,సోదరి రమ్య, అన్నయ్య మనోజ్, మిత్రులు వంశి,ప్రదీప్, లల్లు,సాయి,శివ, సంజయ్.డా? వేణుగోపాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంత వాతనంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి. అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ రాజ్ .



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :**-ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సెల్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలలో సీనియర్ పర్యవేక్షకులు, శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు అదేవిధంగా సిట్టింగ్స్ స్క్వాడ్ కూడా నియమించమన్నారు. . విద్యార్థుల సౌకర్యార్థం ఆయా సమయాల్లో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, వైద్య శిబిరం ఏర్పాటు వంటివి చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను బిఐఈ లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెల్ ఫోన్లు గాని ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయాల్లో సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించడం జరుగుతుందన్నారు.పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా అన్ని విధాల ఏర్పాట్లు చేపట్టామన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా నుంచి మహిళా అధికారులు ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. టీ జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి జి రెడ్డి మాట్లాడుతూ టీజీవో కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6 తేదీ నుండి 8వ తేదీ వరకు హైదరాబాదులోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల, దోమలగూడ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా మంత్రులు కొండా సురేఖ,సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.జిల్లా నుండి అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ధాత్రిక రమేష్,అసోసియేట్ ప్రేసిడెంట్ ప్రవీణ్ కుమార్,జిల్లా మహిళా విభాగ బాధ్యులు గోదావరి, డాక్టరు రాణి,కరుణశ్రీ, దేవొల్ల లత, ఉపాధ్యక్షులు శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కుమార్,పబ్లిసిటీ సెక్రటరీ విష్ణు వర్ధన్ , ఆఫీసు సెక్రెటరీ క్రాంతి కుమార్,కార్యవర్గ సభ్యులు,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు చేయడంలో పటిష్ట చర్యలు చేపడతాం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:**-మంగళవారం కొల్చారం మండల వరిగుంతం గ్రామంలో రైతులతో వరి పంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిపారుదలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో వేసవికాలంలో వరి పంటకు నీటిపారుదల శాఖ ద్వారా నిర్దేశించబడిన ఆయకట్టుకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందుతుందని తెలిపారు.. ప్రస్తుతం అయితే వరి పంటకు నీటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.

అవసరం ఉన్న మేరకు మాత్రమే భూగర్భ జలాలు ఉపయోగించాలని అందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని భూగర్భ జలాలను పొదుపుగా ఉపయోగించాలని చెప్పారు.

ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**బుధవారం నుండి ప్రారంభ ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ నెల మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు మంగళవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఏర్పాట్ల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని అన్నారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 18, 880 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. 31 పరీక్షా కేంద్రాలలో, ప్రథమ సంవత్సరం 9106 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 9774 మంది విద్యార్థులు, మొత్తం 18, 880 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇందుకు 23 మంది చీఫ్ సూపరెండెంట్లు, 23 మంది ఆయా శాఖల అధికారులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయా అనుకూలంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగకుండా చూడాలని, నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పోస్టల్ అధికారులు ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని, పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల లో తీసుకువెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష వ్రాసే సమయం లో అర గంట కు ఒకసారి బెల్ మోగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను నియమిస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్ తో అందుబాటులో ఉండాలని అన్నారు.కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, విద్యార్థులకు అల్ ది బెస్ట్ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ఐ ఈ ఓ గణేష్, , జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విలక్షణ నటుడు కొంగర జగ్గయ్య

కొంగర జగ్గయ్య విలక్షణ నటుడు. ఎన్టీఆర్ ఏఎన్నార్ లతో పాటు, విశే ష ప్రేక్షకాదరణ, అశేష అభిమాను లను పొందిన నటుడు. ధరించిన పాత్ర ఏదైనా తన విలక్షణమైన నటనతో ఆ పాత్రకు ప్రాణప్రతిష్ట చేసి ఒక ప్రత్యేకతను, నిండు తనాన్ని, హుందా తనాన్ని సంతరిం ప జేసిన విశిష్ట వ్యక్తి జగ్గయ్య. జగ్గయ్య సినీ నటుడే కాదు ఒక రచయిత, సాహిత్యకారుడు, కళా వాచస్పతి, చిత్రకారుడు, పాత్రికే యుడు, సంపాదకుడు, రాజకీయ వేత్త. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో అనౌన్సర్. "ఆకాశవాణి... వార్తలు చదువుతుంది కొంగర జగ్గయ్య" అంటూ కంచు కంఠంతో ఆయన వార్తలు చదివిన సంగతి ఆనాటి శ్రోతలకు విదితమే. కొంగర జగ్గయ్య (డిసెంబర్ 31, 1928 – మార్చి 5, 2004) మాజీ పార్లమెంటు సభ్యుడు, ఆకాశ వాణిలో తొలితరం తెలుగు వార్తల చదువరి. సినిమాలలోను, అనేక నాటకాలలోను వేసిన పాత్రల ద్వారా ఆంధ్రులకు జగ్గయ్య సుపరిచితుడు. మేఘ గంభీరమైన ఆయన కంఠం కారణంగా "కంచు కంఠం" జగ్గయ్యగా, "కళా వాచస్ప తి"గా పేరు గాంచాడు. శివాజీ గణే శన్ నటించిన చిత్రాలు తెలుగులోకి అనువదించిన అన్ని సందర్భాల్లో జగ్గయ్యే కంఠం వినిపించేది. 'కళా వాచస్పతి' అనేది జగ్గయ్యకు ప్రదానం చేసిన బిరుదు కాదు. అది ఢిల్లీ లోని అంతర్జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఇచ్చిన గౌరవ డాక్టరేటు. స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఉద్యమ పోరాటంలో పాల్గొంటూ అజ్ఞాత వాసంలో తలదాల్చు కునేందుకు వచ్చిన అంతర్రాష్ట్ర సమర యోధు లకు తన ఇంటిలో ఆవాసం కల్పిం చిన దేశ భక్తుడు జగ్గయ్య. జగ్గయ్య గుంటూరు జిల్లాలోని తెనాలికి సమీపంలో దుగ్గిరాల దగ్గర మోరంపూడి అనే గ్రామంలో, 1928, డిసెంబర్ 31 న ధనవం తుల కుటుంబంలో జన్మించాడు. 11 సంవత్సరాల పిన్న వయసులో రామాయణంలోని లవుడి పాత్రను బెంగాలీ రచయిత ద్విజేంద్రలాల్ రాయ్ వ్రాసిన సీత అనే ఒక హిందీ నాటకంలో పోషించాడు. గుంటూరు లోని ఆంధ్రా క్రిస్టియను కాలేజీలో ఎన్.టి.రామారావు, కొంగర జగ్గ య్య ఇద్దరు సహ విద్యార్థులు. వీళ్ళిద్దరూ కలిసి ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. జగ్గయ్య మూడు సంవత్సరాల పాటు వరుసగా ఉత్తమ నటుడు పురస్కారం పొందాడు. ఇంటర్మీడియట్ తరువాత కొంత కాలం "దేశాభిమాని" అనే పత్రికలో ఉప సంపాదకుడిగానూ, ఆ తర్వాత "ఆంధ్రా రిపబ్లిక్" అనే ఆంగ్ల వారపత్రికకు సంపాదకుడి గానూ పనిచేశాడు. ఢిల్లీలో "ఆల్ ఇండియా రేడియో"లో మూడు సంవత్సరాల పాటు వార్తలు చదివే ఉద్యోగం చేసాడు. చిత్రకారుడు అడవి బాపిరాజు వద్ద చిత్రలేఖనం లో శిక్షణ పొందాడు. 1950ల నుండి 1970ల వరకు తెలుగు చిత్ర పరిశ్రమకు ఎనలేని సేవ చేసాడు. జగ్గయ్య దాదాపు 500కు పైగా చిత్రాలలో, వంద సినిమాల్లో హీరోగా, మరో వంద సినిమాల్లో సహ కథానాయకుడిగా నటించాడు. రెండువందల చిత్రాల్లో క్యారక్టర్ నటుడుగా రాణించాడు. ఎన్.టి.రామారావుతో కలిసి విజయవాడలో రవి ఆర్ట్ థియేటర్ స్థాపించి ఎన్నో నాటకాలు వేసి పరిషత్తు పోటీలలో బహుమతులు గెలుచుకున్నాడు. బుచ్చిబాబు రాసిన దారిన పోయే దానయ్య నాటిక జగ్గయ్యకు పేరు తెచ్చి పెట్టింది. ఎన్.టి. రామారావు, జమున, సావిత్రి, గుమ్మడి, ముక్కామల వంటి నటీనటులతో రంగస్థలం మీద నటించిన జగ్గయ్య ఎందరు నటులకో మార్గదర్శకుడు. నటి సావిత్రి నాట్యానికే పరిమితమైన ఆరోజుల్లో తను రచించిన 'బలిదానం' అనే నాటకం ద్వారా రంగస్థల నటిగా మార్చిన ఘనత జగ్గయ్యకు దక్కుతుంది. 100కు పైగా సినిమాలలో డబ్బింగు చేసాడు. తమిళ చిత్రరంగ నటుడు శివాజీ గణేశన్ నటించిన తెలుగు సినిమాలలో జగ్గయ్యే గాత్రధారణ చేసేవాడు. అంతేకాదు తెలుగులోకి డబ్బింగు చేసిన జురాసిక్ పార్క్ అనే ఆంగ్ల చిత్రంలో రిచర్డ్ అట్టెంబరో పాత్రకు తన గాత్రాన్ని అరువు ఇచ్చాడు. అల్లూరి సీతారామరాజులో పోషించిన రూథర్ ఫర్డ్ పాత్ర ఆయన జీవితంలో మరపురానిది. ఆ సినిమా తీసే నాటికి రూథర్ ఫర్డ్ చరిత్ర మరచి పోయిన వ్యక్తి కాదు. రూథర్ ఫర్డ్ ఎలా ఉంటాడో, ఎలా ప్రవర్తించేవాడో తెలిసిన వాళ్ళు అప్పటికి చాలా ఉన్నారు. 1940 వరకు ప్రభుత్వ సర్వీసులో ఉన్నా డు. కృష్ణా జిల్లా, గుంటూరు, కడప తదితర ప్రాంతాల్లో పనిచేశాడు. వారిని కలిసి, జగ్గయ్య రూథర్ ఫర్డ్ ప్రవర్తన గురించి, మనస్తత్వం గురించి తెలుసు కున్నాడు. రూథర్ ఫర్డ్ చాలా మంచి వ్యక్తి అని, సీతా రామరాజు అంటే ఆయనకు గౌరవం ఉండేదని తెలుసు కున్నాడు. అయితే రూథర్ ఫర్డ్ బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయుడుగా, సేవకుడిగా అతను సీతారామ రాజును పట్టుకోక తప్పని స్థితి గురించి అవగాహన కలిగాక, జగ్గయ్య చిత్ర రచయిత మహారథిని కలిసి ఆ పాత్రను రొటీన్ విలన్ లా కాకుండా విధి నిర్వహణకు బద్ధుడై ఉండే హుందా అయిన వ్యక్తిలా మార్చి వ్రాయాలని కోరాడు. అలా ఆ పాత్ర చిత్రణ మార్చడంతో ఆ పాత్ర నిలబడడంతో బాటు సీతా రామరాజు పాత్ర మరింతగా హిట్ అయింది. ఆ సినిమా చూశాక పి.వి.నరసింహారావు జగ్గయ్యకు ఫోన్ చేసి "మీ పాత్ర పోషణ అద్భుతం." అని ప్రశంసించారట. 1967లో నాలుగవ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఒంగోలు నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, 80 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాడు. లోక్ సభకు ఎన్నికైన తొలి దక్షినాది, తొలి భారతీయ నటుడు జగ్గయ్య కావడం విశేషం. 1930లో గాంధీజీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణోద్యమం నేపథ్యంలో దాన్సులు, డ్యుయెట్ల వంటి ఆకర్షణలు లేకుండా "పదండి ముందుకు" తీశారు. ఈ తొలి రాజకీయ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం 50,000 రూపాయల పురస్కారాన్ని ఇచ్చింది. ఈ సినిమా రష్యాలో తాష్కెంట్ ఫిల్మ్ ఫెస్టివల్ తో బాటు మరికొన్ని నగరాల్లో ప్రదర్శితమైంది. సంభాషణలతో బాటు చిత్రం చివర్లో వచ్చే 'మంచికి కాలం తీరిందా' అనే పాటను కూడా జగ్గయ్యే వ్రాశాడు. ఇది మహమ్మద్ రఫీ పాడిన తొలి తెలుగు పాట. కృష్ణ ఒక చిన్న పాత్ర చేశాడు. మోహన్ బాబు నిర్మించిన 'కుంతీ పుత్రుడు' లో జగ్గయ్య చివరిసారిగా నటించారు. నోబెల్ పురస్కారము అందుకున్న రవీంద్రుని గీతాంజలిని "రవీంద్ర గీతా" అనే పేరుతో తెలుగులోకి అనువదించాడు. గీతాంజలికి ఇది తొలి తెలుగు అనువాదం. రవీంద్ర నాథ ఠాగూరు రాసిన నాటకం "సాక్రిఫైస్" (%ఋఆఓీఅఙఅఎవ%) ను తెలుగులోకి "బలిదానం" అనే పేరుతో అనువదించాడు. భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన "పద్మభూషణ్" తో సత్కరించింది. ఢిల్లీ లోని సంస్కృత విశ్వ విద్యా లయం "కళా వాచస్పతి"అనే బిరు దుతో జగ్గయ్యను సత్కరించింది. తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ "డాక్టరేటు"తో సత్కరించింది. తమిళనాడు ప్రభుత్వం "కలైమా మణి" బిరుదు నిచ్చింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించింది. 2004, మార్చి 5 న 76 సంవత్సరాల వయసులో చెన్నైలో గుండెపోటుతో జగ్గయ్య మరణించాడు.

# అసమాన ప్రతిభాశాలి వెంకటసుబ్బన్న

కడప వెంకటసుబ్బన్న. తెలుగు సాహిత్యంలో అసమాన ప్రతిభాశాలి. అవధాన ప్రక్రియలో అందె వేసిన చేయి. సహస్రాధిక అవధాన కార్యక్రమ నిర్వహణా దురంధరులు. అవధానాలు మాత్రమే కాక, పురాణ ప్రబంధాలను అలవోకగా రచించిన సవ్యసాచి. సి.వి. సుబ్బన్న.(కడప వెంకటసుబ్బన్న) అద్భుతమైన ప్రతిభ, అనన్యసామాన్యమైన వ్యుత్పత్తి, అసాధారణమైన అభ్యాసం కలిగిన శతావధాని. వర్ణన, సమస్యాపూరణం, వ్యస్తాక్షరి, న్యస్తాక్షరి, నిషేధాక్షరి మొదలైనా ఏ అంశాన్నయినా అలవోకగా నిర్వహించగలిగిన సరస్వతీ పుత్రుడు. వెయ్యికి పైగా అవధానాలు నిర్వహించిన ఘనత ఆయనదే. సుబ్బన్న కడప జిల్లా ప్రొద్దుటూరు లో నవంబరు 12 , 1929 న కడప రంగమ్మ చెన్నప్ప దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ప్రొద్దుటూరులో, సెకండరీ విద్య అనీబిసెంట్ మునిసిపల్ హైస్కూలులో, ఇంటర్మీడియట్ మదనపల్లి అనీబిసెంట్ కళాశాలలో జరిగింది. తరువాత డిగ్రీ, ఎం.ఎ. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి పూర్తి చేశారు. కె.సుబ్బ రామప్ప పర్యవేక్షణలో అవధాన విద్య అనే విషయం పై పరిశోధనచేసి మైసూరు విశ్వవిద్యాలయం నుండి 1981లో పి.హెచ్.డి పట్టాను పొందారు. అదే సంవత్సరం అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేటుతో ఆయనను సత్కరించారు. ఆంధ్ర దేశాన్ని అవధానాలతో ఉర్రూతలూపి, పద్యాన్ని పశువుల కాపరి దాకా తీసుకుపోయిన తిరుపతి వేంకటకవులు గ్రంథాలు రచించి తమ పద్యావిద్యా ప్రతిభను ప్రదర్శించినట్లే, సి.వి. సుబ్బన్న శతావధాని కూడా శతానేక అవధానాలు చేసి పదికి పైగా పద్య గ్రంథాలు రచించారు. సుబ్బన్న అనేక ప్రాంతాల్లో చేసిన అవధానాల్ని క్రోడీకరించి మూడు సంపుటాలుగా ముద్రించారు. ఆముడింటిని కలిపి శతావధాన ప్రబంధం త్రిపుటిః పేరుతో బృహద్గ్రంథాన్ని ప్రచురించారు. శ్రీ భద్రాచల రామదాస ప్రబంధం, దివ్యలోచన ప్రబంధం (ధనుర్దాసు) భోజకువింద చరిత్రము, గోపవధూ కైవల్యము, త్రివేణి, దుర్భిక్షము, పల్లెపదాలు, కళావాహిని, తీయని త్రోవ, నైవేద్యము, అష్టావక్రుడు, పురందరదాసు, కుంతి, చెంచులక్ష్మి (నాటకం), శ్రీ వీరాంజనేయ శతకం, శ్రీకృష్ణశతకం, శ్రీ రామలింగేశ్వర శతకం, శ్రీ వేంకటేశ్వర శతకం అనే గ్రంథాల్ని రచించి ప్రచురించారు. అవధాన విద్యను గూర్చి ఆయన రచించిన సిద్ధాంత గ్రంథాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు ముద్రించారు. 'శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'ను డాఎంసి.వి.సుబ్బన్న 2004లో మొదటి ముద్రణగా వెలువరించారు. తర్వాతి సంవత్సరమే ఇది రెండవ ముద్రణకు నోచుకొని, అశేష ప్రజాదరణ పొందింది. అష్టాదశ పురాణాల రచనయే గాకుండా పంచమ వేదమైన భారత రచనకు నడుం బిగించి, మహావిష్ణువు అవతారమైన వ్యాసుని జీవిత పూర్వాపరాలను ప్రబంధంగా రచించడం ద్వారా ప్రతిభ తేట తెల్ల మయింది. శ్రీ వ్యాసవిలాస ప్రబంధము'లో ఏడుఆశ్వాసాలలో... ప్రతి ఆశ్వాసంలోనూ కథను సక్రమంగా నడిపించటానికి, ఆయా సన్నివేశాలకు ప్రత్యేక శీర్షికలుంచటం, అరుంధతీ పాణి గ్రహణంతో ప్రథమాశ్వాసం ప్రారంభమై, తర్వాత పరాశరజననం, వసురాజు, శుక్తిమతి మత్స్యగంధి వృత్తాంతాలు, సద్యోగర్భంలో వ్యాసుడు మత్స్యగంధికి పరాశరునికి జన్మించటం, శంతనుడు గాంగేయుని భీష్మ ప్రతిజ్ఞ తదితర అంశాలను మూలాన్ని విభేదించకుండా రాయడం అద్భుత రచనా సృష్టికి, సామర్థ్యానికి తార్కాణం. 2007లో ప్రథమ ముద్రణగా వెలువరించిన ప్రబంధం 'భద్రాచల శ్రీరామదాస ప్రబంధము', భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి పొందిన కంచెర్ల గోపన్న జీవిత చరిత్రను, ఆనాటి చారిత్రక విశేషాలను పద్య ప్రబంధంగా సుబ్బన్న రచించారు. సంస్కృత సమాస భూయిష్టంగా పద్యాన్ని ఎలా కూర్చారో, తేట తెలుగు పదాలతో పద్యాన్ని అలాగే భావం, విషయం, పటుత్వం తగ్గకుండా జేయగలిగిన గొప్ప ప్రతిభాశాలి.సుబ్బన్న. మొదటి అవధానం ప్రొద్దుటూరులో 1950వ సంవత్సరంలో శివరాత్రి పర్వదినం నాడు చేశారు. చివరి అవధానం 1997లో ఫిబ్రవరి 25వ తేదీన పేరాలలో చేశారు. ఈ మధ్య కాలంలో అంటే 47 సంవత్సరాల పాటు వెయ్యికి పైగా అష్ట, శతావధానాలు చేశారు. భారత దేశమంతా తిరిగి అవధాన ప్రతిభా సామర్థ్యాన్ని నిరూపించు కొన్నారు. షష్టిపూర్తి తర్వాత కూడా ధారణ తగ్గకుండా అవధానాలు చేసి అందరి మెప్పులు పొందిన సరస్వతీ పుత్రులు సుబ్బన్న శతావధాని. సాహిత్య రంగంలో లబ్ధప్రతిష్ఠులైన దేవులపల్లి కృష్ణ శాస్త్రి, చెలమచెర్ల రంగాచార్యులు, కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, డా.దివాకర్ల వేంకటావధాని, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి , గంటిజోగి సోమయాజి, దీపాల పిచ్చయ్య శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి , డా.పుట్టపర్తి నారాయణాచార్యులు, దాశరథి, డా.సి.నారాయణరెడ్డి, ఆరుద్ర వంటి వారెందరో పృచ్ఛకులుగా సుబ్బయ్య అవధానాలలో పృచ్ఛకులుగా వ్యవహరించిన గొప్పతనాన్ని మూట కట్టుకున్నారు. ప్రబంధ రచనలో, కవిత్వ పటుత్వ సంపదలో సాటిలేని మేటిగా పేరెన్నిక గన్నారు. పద్యానికి కాలం చెల్లిందను కొంటున్న కాలంలో, పెద్ద కావ్యాలకు ఆదరణ కరువు అవుతున్నది అనుకునే సమయంలో ఛందోబద్ధంగా అద్భుత ప్రబంధాల్ని రచించి సహృదయ పాఠకుల, శ్రోతల మన్ననలను పొందిన సి.వి.సుబ్బన్న శతావధాని ప్రజ్ఞ అనన్య సామాన్యం. అవధాన ప్రక్రియను తిరుపతి వేంకట కవులు కొప్పరపు సోదరుల తర్వాత విశేషంగా వ్యాప్తి చేసిన సాహితీవేత్తగా సుబ్బన్నకు పేరుంది. 1964లో గుర్రం జాషువా అధ్యక్షతన వీరికి భట్టిప్రోలులో కనకాభిషేకము, గజారోహణ మహోత్సవం జరిగింది. ఆయనకు పది పర్యాయాలు కనకాభిషేకం జరిగింది. 1965లో దీపాల పిచ్చయ్యశాస్త్రి అధ్యక్షతన బెజవాడ గోపాలరెడ్డిచే అవధాని ఎడమ కాలికి గండ పెండేరము తొడగ బడింది. 1981లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం వారిచే గౌరవ డాక్టరేటు పొందారు. అనేక సన్మానాలు, సత్కారాలు పొందారు. విశాఖలోని లోక్ నాయక్ ఫౌండేషన్ అందించే విశిష్ట పురస్కారం, మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చేతుల మీదుగా పురస్కార గ్రహీతగా నిలిచారు. సరస్వతీ పుత్ర, అవధాని పితామహ బిరుదులు పొందారు. సుబ్బయ్య మార్చి 5, 2017న హైదరాబాదులో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాసను విడిచారు.

## ధ్వంసానికి గురవుతున్న ప్రభుత్వ విద్య

గుజరాత్ పాఠశాలలకు సంబంధించి బిజెపి ప్రభుత్వం స్వయంగా అసెంబ్లీలో సమర్పించిన గణాంకాలపై చర్చించాల్సి వుంది. ఈ గణాంకాల ప్రకారం 1,606 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని తెలుస్తోంది. అంటే ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు విద్యార్థులకు అన్ని సబ్జెక్టులను ఒక్క ఉపాధ్యాయుడే బోధిస్తున్నారు. బోధనతో పాటు, పాఠశాల నిర్వహణ బాధ్యత కూడా ఆ ఉపాధ్యాయుడే చూడాలి. అక్కడ 2022లో ఏకోపాధ్యాయ పాఠశాలలు 700. ఇవి ఒక సంవత్సరంలోనే రెట్టింపు కంటే ఎక్కువ అయ్యాయి. గుజరాత్‌లో ప్రభుత్వ విద్య క్షీణతను అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలు చాలు. విద్యా రంగాన్ని అత్యంత వేగంగా పూర్తిగా ప్రైవేటీకరిస్తున్న రాష్ట్రం గుజరాత్. వరుస బిజెపి ప్రభుత్వాలు గవర్నమెంట్ పాఠశాలలను నాశనం చేస్తున్నాయి. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలను పణంగా పెడుతున్నాయి. లక్షలాది మంది పేదలకు నిలయమైన భారత్ లాంటి దేశంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేం. మన దేశంలో పెరుగుతున్న ఆర్థిక, సామాజిక అసమానతలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలలో ఒకటి–అందరికీ అత్యంత నాణ్యత, అనువైన సౌకర్యాలు కలిగిన విద్యావకాశాలను అందించడం. కానీ పైన చెప్పుకున్న అసమానతలు అత్యంత తీవ్రంగా పెరుగుతున్న గుజరాత్‌లో పాఠశాల విద్య ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గుజరాత్‌లోని పాఠశాలల్లో 19 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారిక రికార్డులు తెలియచేస్తున్నాయి. దేశంలోకెల్లా అతి తక్కువ సంఖ్యలో ఉపాధ్యాయ నియామకాలు జరుగుతున్న రాష్ట్రాల్లో గుజరాత్ ఒకటి. అందువల్ల, విద్యార్థి–ఉపాధ్యాయ నిష్పత్తి దారుణంగా ఉంది. గుజరాత్ ప్రభుత్వం పాఠశాలల విలీనం పేరుతో 5,223 స్కూళ్లను మూసివేస్తున్నట్లు 2000 సంవత్సరంలో ప్రకటించింది. వారు దానిని వేగంగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ విద్య నుండి గుజరాత్ ప్రభుత్వం పూర్తిగా వైదొలుగుతున్నదని ఈ సంకేతాలన్నీ తెలియ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేసే 'అసర్ నివేదిక 2024' ప్రకారం, గ్రామీణ గుజరాత్‌లోని ప్రతి ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో ఒకదానికి నీటి కొరత ఉంది. పావు వంతు బడుల్లో మరుగుదొడ్లు లేవు. సగానికి పైగా పాఠశాలలకు విద్యుత్ లేదా కంప్యూటర్ సౌకర్యాలు లేవు. చాలా స్కూళ్లు సింగిల్ రూమ్ లేదా సురక్షితం కాని భవనాల్లో నడుస్తున్నాయి. ఇక విద్య నాణ్యత విషయానికి వస్తే ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. మూడవ తరగతి చదువుతున్న పిల్లల్లో డెబ్బై నాలుగు శాతం మందికి రాయడం రాదనే దిగ్భ్రాంతికరమైన గణాంకాలను కూడా ఆ నివేదిక తెలియచేస్తున్నది. ఐదవ తరగతికి చేరుకున్న విద్యార్థులలో 54 శాతం మంది, ఎనిమిదవ తరగతిలో 24 శాతం మంది విద్యార్థులకు రాయడం రాదు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉండటం వల్ల, గుజరాత్‌లోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ సంస్థలకు పంపవలసి వస్తోంది.

గుజరాత్‌లో పదవ తరగతి కూడా పూర్తి చేయకుండానే పాఠశాలలను వదిలి వెళ్తున్న పిల్లల సంఖ్య ఆందోళనకరంగా ఉంది. 2014లో దాదాపు 17 లక్షల మంది విద్యార్థులు మొదటి తరగతిలో చేరారు. కానీ వారిలో 10 లక్షల 50 వేల మంది మాత్రమే పదవ తరగతికి చేరుకున్నారు. బిజెపి ప్రభుత్వం గుజరాత్‌ను 6.5 లక్షలకు పైగా పిల్లలు తమ పాఠశాల విద్యను కూడా పూర్తి చేయలేని రాష్ట్రంగా మార్చింది. మొదటి తరగతిలో చేరిన ముగ్గురు పిల్లలలో ఒకరు మాత్రమే కనీసం ప్లస్ టూ వరకు చదువుతున్నారు. గుజరాత్‌లో బడి మానేసిన పిల్లల రేటు జాతీయ సగటు కంటే చాలా ఎక్కువ. కానీ ఈ దయనీయమైన ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం కోల్పోయి తమ పిల్లలను ప్రైవేట్ విద్యా సంస్థలలో చేర్పించేవారు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో చూద్దాం. ఇటీవల గుజరాత్‌లోని సూరత్‌లో ప్రైవేటు విద్యాసంస్థలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థిని ఫీజు చెల్లించలేక ఆత్మహత్య చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో తమ కుమార్తెకు సగటు నాణ్యమైన విద్య కూడా లభించదని, తల్లిదండ్రులు ఆమెను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించాల్సి వచ్చింది. రోజువారీ కార్మికులుగా, వారు తమ కుమార్తె ఫీజును సకాలంలో చెల్లించడానికి అవసరమైన డబ్బును ఏర్పాటు చేసుకోలేకపోయారు. కొద్ది నెలల క్రితం మరో విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడనే వార్తలు కూడా వెలువడ్డాయి. భారతదేశంలో అత్యల్ప వేతనాలు ఉన్న రాష్ట్రాలలో గుజరాత్ మొదటి స్థానంలో ఉందని కూడా గుర్తుంచుకోవాలి. 2022లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, కేరళలో ఒక భవన నిర్మాణ కార్మికుడు రోజుకు రూ.837 వేతనం సంపాదిస్తాడు. అయితే గుజరాత్‌లో ఇది కేవలం రూ.296 మాత్రమే. వ్యవసాయ, వ్యవసాయేతర ఉపాధి విషయంలో కూడా ఇదే పరిస్థితి. అంత తక్కువ ఆదాయం కలిగిన తల్లిదండ్రులకు, తమ పిల్లల స్కూల్ ఫీజులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్‌లోని కాయకష్టం చేసుకుని బతికేవారు తమ పిల్లలను ప్రాథమిక సౌకర్యాలు లేని, అక్షరాలు కూడా నేర్పించలేని పాఠశాలలకు పంపడమా లేదా ఫీజులు చెల్లించలేని కారణంగా వారి పిల్లల చదువును ముగించడమా అనే రెండింటిలో ఒకదాన్ని ఎంచుకోవలసి వస్తున్నది.

## ఏపీలో రీవెంజ్ పాలిటిక్స్

విజయవాడ, మార్చి4, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలాంటి రాజకీయాలు చూడలేదు. ఇప్పుడు కొత్త తరహా పాలిటిక్స్ ను చూస్తున్నాం. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ, విపక్షాలను కేసులతో ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇక ఇది సంప్రదాయంగా కొనసాగే అవకాశముంది. పార్టీ నాయకత్వాలు ఊరుకున్నా, క్యాడర్ మాత్రం ఊరుకునేట్లు కనిపించడం లేదు. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నుంచి పార్టీ నేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి నేతలను అరెస్ట్ చేసి జైల్లోకి పంపారు. ఇక క్యాడర్ సంగతి చెప్పాల్సిన పనిలేదు. అనేక అక్రమ కేసులు 2019 నుంచి 2024 మధ్య కాలంలో నమోదయ్యాయి.ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. వారు మాత్రం ఎందుకు ఊరుకుంటారు. చట్ట ప్రకారం అరెస్ట్ లు చేస్తామని చెబుతున్నప్పటికీ రివెంజ్ మాత్రం తప్పదన్న సూచనలు కూటమి ప్రభుత్వం బలంగా వినిపిస్తుంది. వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను కలవరపెడుతున్నాయి. అయితే అరెస్ట్ లకు నాడు టీడీపీ కానీ, నేడు వైసీపీ నేతలు కాని భయపడటం లేదు. ఇప్పటికే నందిగం సురేశ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళిలు అరెస్టయ్యారు. వరస కేసులు నమోదు అవతుండటంతో ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారోనన్న టెన్షన్ ఉన్నప్పటికీ వైసీపీ నేతలు మానసికంగా తమ అరెస్ట్ తప్పదని సిద్ధమయినట్లే కనిపిస్తుంది.ఇటు టీడీపీ, వైసీపీ క్యాడర్ మాత్రం తగ్గడం లేదు. అరెస్ట్ చేయాల్సిందేనంటూ వత్తిడి తెస్తున్నారు. తమను ఇబ్బంది పెట్టిన వారిని వదలొద్దంటూ టీడీపీ సోషల్ మీడియాలో క్యాడర్ హెచ్చరికలు జారీ చేస్తుంది. పలానా వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో చెప్పాలంటూ నేరుగా ప్రశ్నిస్తూ పార్టీ అధినాయకత్వానికే సవాళ్లు విసురుతుంది. అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతున్నా ఇంకా అరెస్ట్ చేయకపోవడమేంటని నిలదీస్తున్నారు. పేర్లు పెట్టి మరీ వారిని అరెస్ట్ చేయాలని, వారు అధికారంలో ఉండగా ఏలా మాట్లాడారో ఆ వీడియోలను తమ సోషల్ మీడియా అకౌంట్లో పోస్టు చేస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై కూడా వత్తిడి పెరుగుతందనే చెప్పాలి.ఇక వైసీపీ క్యాడర్ కూడా ఏమాత్రం తగ్గడం లేదు. కానివ్వండి.. అరెస్ట్ చేయండి.. మేం సిద్ధం.. తాము అధికారంలోకి రాగానే మీరు కూడా లోపలికి వెళ్లాల్సి ఉంటుందని, అందుకు సిద్ధంగా ఉండాలంటూ సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు. తాము కూడా బ్లూ బుక్ ను మెయిన్ టెయిన్ చేస్తున్నామని, అందరి పేర్లను నోట్ చేసుకుంటున్నామని చెబుతున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులను చూసి వైసీపీ అధినేత జగన్ కూడా తన దైన శైలిలో స్పందించారు. ఎవరినీ వదిలిపెట్టబోనని జగన్ పదే పదే హెచ్చరిస్తున్నారు. తమ పార్టీ కార్యకర్తలను వేధించిన వారిని వదిలిపెట్టబోమని, కొట్టారు తీసుకున్నామని, తిరిగి ఇవ్వడంగ్యారంటీ అని ప్రకటిస్తున్నారు. దీంతో ఎవరు అధికారంలోకి వచ్చినా మరొకరు జైలులోకి వెళ్లక తప్పని పరిస్థితి ఏపీలో నెలకొంది.

## రాష్ట్ర రియాల్టీ మార్కెట్ లో మరో దిగ్గజం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**రియల్టీ మార్కెట్లోకి మరో కార్పొరేట్ దిగ్గజం ప్రవేశిస్తోంది. జువారీ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ జువారీఇన్ఫ్రావరల్డ్ ఇండియా లిమిటెడ్.. గంగోత్రి డెవలపర్స్తో కలిసి బంజారాహిల్స్ పార్క్ హయత్ హోటల్ లో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. భారీ హౌసింగ్ ప్రాజెక్టు చేపడుతోంది. కొల్లూరు మైక్రో మార్కెట్ సమీపంలో 9.4 ఎకరాల్లో 'జువారీ గంగోత్రి త్రిభుజ' పేరుతో ఈ ప్రీమియం హౌసింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం రూ.1,500 కోట్లకు పైగా వెచ్చించనుంది. రాష్ట్ర సిమెంట్ రంగంలో ఉన్న జువారీ గ్రూప్నకు హైదరాబాద్లో ఇదే తొలి రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులో భాగంగా 53 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తొమ్మిది టవర్లతో 1,730 అపార్ట్మెంట్లు నిర్మిస్తారు.

## మామూనూరు లు ఎయిర్పోర్ట్ భూ నిర్వాసితుల ఆందోళన

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి:**మామునూరు ఎయిర్ పోర్టు భూ నిర్వాసితులు అందోళనకు దిగారు. నక్కలపల్లి,గుంటురుపల్లి,నల్లకుంట,గాడిపెల్లి ఎయిర్పోర్టు కి భూమి కోల్పోతున్న రైతులు రోడ్డెక్కారు. తమ ఊరికి వచ్చే రోడ్డుకి ప్రత్యామ్నాయ రోడ్డు కావాలని గుంటూరు పెల్లి, గాడిపెల్లిరైతులు కోరారు. రైతులకు మార్కెట్ ధరకి తగినట్టుగా పరిహారం ఇస్తే భూములు ఇస్థాం అంటున్నారు. సరైన పరిహారం మా గ్రామాలకు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలు చూపిస్తేనే సర్వే అనుమతిస్తామంటున్నారు. 200 మంది రైతుల ఆందోళన,జై జవాన్ జై కిసాన్ అని నినాదాలు చేసారు. ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. ధర్నాకు అనుమతి లేదు అని రైతులతో పోలీసులు వాదించారు. .

# పోసానిపై 20కు పైగా కేసులు
# స్టేషన్స్ టూర్ లో కృష్ణమురళి



విజయవాడ, మార్చి 4, సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోలీసులు కేసు నమోదయ్యాయి. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, శ్రీకుకుళం, విజయవాడ వంటి చోట్ల కేసులు నమోదయ్యాయి. దాదాపు 30కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే ఇందులో పద్నాలుగు కేసులు నమోదయినట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ పోసాని కృష్ణమురళిపై వరస కేసులు నమోదు కావడంతో ఆయన ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదంటున్నారు. ఒకదాని తర్వాత మరొక కేసు పోసాని మెడకు చుట్టుకుంటుంది. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోసాని కృష్ణమురళి చేసిన కామెంట్స్ నేడు ఆయన పాలిట శాపంగా పరిణమించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో పాటు వారి కుటుంబసభ్యులను దూషించిన కేసులు వరసగా నమోదయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు చేసినా నాడు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వరస కేసులు పోలీసులు నమోదవుతున్నాయి. దీంతో పోసాని కృష్ణమురళిని ఏపీ అంతటా తిప్పుతూ జైళ్లను మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే పద్నాలుగు నుంచి పదిహేడు కేసులు నమోదయ్యాయి. రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని కృష్ణమురళిని ప్రస్తుతం పీటీ వారెంట్ పై నరసరావుపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరొకచోటకు.. ఇలా ఏపీ అంతా ఆయనపై కేసులు నమోదు కావడంతో దాదాపు అన్ని సబ్ జైళ్లను చూపించే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరొక కేసు రెడీగా ఉండటంతో ఆయన నాలుగు గోడల మధ్య నుంచి ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని న్యాయనిపుణులు సయితం అంగీకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట. మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూర్ఖుడు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారుమొత్తం మీద పోసాని ఏపీ టూర్ వేయక తప్పదన్న సెటైర్లు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.

## ప్రభుత్వ ప్రచారానికి ప్రైవేట్ ఏజెన్సీలు

విజయవాడ, మార్చి 4 రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించనుంది. అందుకోసం ఏజెన్సీ నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 11వ తేదీన తుది గడువుగా నిర్ణయించింది. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీల్లో ఒక దాన్ని ఎంపిక చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ప్రచారం చేసేందుకు సమర్థవంతమైన ప్రైవేట్ ఏజెన్సీని నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఎంపిక కోసం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుకు మార్చి 11వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. దరఖాస్తు చేసుకోవాల్సిన ఏజెన్సీలకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది. ఆసక్తిగల ఏజెన్సీలు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున గత మూడేళ్లు టర్నోవర్ కలిగి ఉండాలి. అలాగే కనీసం 100 మంది జర్నలిజం, మీడియాలో నిష్ణాతులైన ఉద్యోగులు ఉండాలనే నిబంధనలు విధించింది. వీటితో పాటు సమాచార శాఖ అధికారులు పలు నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనలకు సరిపోయిన ఏజెన్సీలు మాత్రమే ప్రభుత్వానికి ప్రచారం చేసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. ఆ నిబంధనలు లేకపోతే, అటువంటి ఏజెన్సీలు తిరస్కరణకు గురవుతాయి. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. అయితే జనవరిలోనే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఏర్పాటుపై ప్రకటన విడుదల చేసినప్పటికీ, పరిపాలన పరమైన అంశాల్లో సరవణలు చేసి మళ్లీ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఎంపికైన ఏజెన్సీ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి. సంప్రదాయ మీడియాతో పాటు దురదర్శన్, రేడియో, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో పాటు ఇతర ప్రముఖ భాషల్లోనూ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ పాలన, అభివృద్ధిపై కథనాలను ఆయా మీడియాల్లో వచ్చేలా చూడాలి. మీడియా కవరేజ్, ట్రాకింగ్, విశ్లేషణ చేయడంతో పాటు వివిధ శాఖలకు చెందిన వార్తలను మీడియా సంస్థలకు తెలియజేయాల్సి ఉంటుంది. అవసరం మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మీడియా ప్రముఖులతో ట్రిప్‌లను నిర్వహించాలి. సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల ఇంటర్వ్యూలు ప్రముఖ వార్తా పత్రికలు, టీవీలు, ఎఫ్ఎం రేడియో చానళ్లలో వచ్చేలా చూడాలి. దేశ, విదేశాల్లోని మీడియా రంగ ముఖ్యలతో ప్రభుత్వ సమావేశాల గురించి తెలియజేయాలి. ప్రభుత్వ సానుకూల, ప్రతికూలతలపై ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉంటుంది. వాటికి అనుగుణంగా వ్యూహాలను సిఫార్సు చేయాల్సి ఉంటుంది.

## రుషికొండకు బ్లూ ఫ్లాగ్... కథేంటీ

విశాఖపట్టణం, మార్చి 4 విశాఖలోని రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. నిర్వహణపై ఫిర్యాదులు రావడంతో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును రద్దు చేసింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిఖపట్నంలోని రుషికొండ బీచ్ 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును కోల్పోయింది. డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్.ఈ.ఈ) సంస్థ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసింది. రుషికొండ బీచ్ నిర్వహణ అధ్వానంగా ఉందని ఎఫ్.ఈ.ఈకి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎఫ్.ఈ.ఈ గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేస్తూ చర్యలు తీసుకుంది. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి..బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించటం, నడక దారి ధ్వంసం అవ్వటం వంటి కారణాల వల్ల బ్లూ ఫ్లాగ్ ట్యాగ్‌ను తొలగించారు. రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి..బీచ్ నిర్వహణను ప్రైవేటు సంస్థ గాలికొదిలేయడం, పర్యాటక శాఖ అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగానే ఇది జరిగింది..ఈ సర్టిఫికెట్ ఉపసంహరణ తాత్కాలికమేనని, భద్రతా ఆడిట్ తర్వాత బ్లూఫ్లాగ్‌ను పునరుద్ధరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు..రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ ఉపసంహరణపై.. ఏపీ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. తక్షణమే పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ వివాదంపై ఏపీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను రద్దు చేయలేదు.. తాత్కాలికంగా మాత్రమే ఉపసంహరించారని స్పష్టం చేసింది. సేఫ్టీ ప్రోటోకాల్స్ అప్‌డేట్ చేయాలని.. బ్లూఫ్లాగ్ ఫౌండేషన్ సూచించింది. 2 రోజుల్లో ఆడిట్ తర్వాత పునరుద్ధరిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. రుషికొండ బీచ్ వైజాగ్ రైల్వే స్టేషన్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. పర్యాటకులను, స్థానికులను బాగా ఆకర్షిస్తుంది. ఈ బీచ్‌ను 'జ్యువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్' అని కూడా పిలుస్తారు. భారతదేశ బ్లూ ఫ్లాగ్ బీచ్ మిషన్ నుండి రుషికొండ బీచ్‌కు ఎకో లేబుల్ 'బ్లూ ఫ్లాగ్' వచ్చింది. దాంతో ఈ బీచ్‌కు ఇప్పుడు గ్లోబల్ పర్యాటకం మ్యాప్‌లో స్థానం లభించింది..బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటకుల సంఖ్య పెరగడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బ్లూ ఫ్లాగ్ ట్యాగ్ వల్ల.. ఆయా ప్రదేశాల ప్రతిష్ట పెరుగుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌ల వద్ద భద్రతా చర్యలను పెంపొందిస్తాయి. లైఫ్ గార్డ్స్, ప్రథమ చికిత్స సౌకర్యాలు వంటివి అందుబాటులో ఉంటాయి. ఈ ట్యాగ్ వల్ల నీటి నాణ్యతను కాపాడతారు. నీటి నాణ్యతను పరీక్షించి పర్యాటకులకు అనుకూలంగా ఉండేలా చూస్తారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలు బీచ్‌లు పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ప్రోత్సహిస్తాయి.

## పడవ బోల్తా ఘటనలో ఇద్దరి మృతి.. మరోకరు గల్లంతు

రాజమహేంద్రవరం గోదావరి పుష్కర్ ఘాట్ వద్ద అదుపుతప్పి పడవ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు మరణించారు. ఈ ప్రమాదంలో రాజు, అన్నవరం అనే ఇద్దరి వ్యక్తుల మృతదేహాలను నదిలో సహాయ సిబ్బంది గుర్తించారు. ఇంకో వ్యక్తి ఆచూకీ కోసం సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మొత్తం 20 మంది లంకకు వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు.

## ఇక హైదరాబాద్ టూ శ్రీ శైలం... హ్యాపీ జర్నీ

కర్నూలు, మార్చి 4, తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళుతుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ప్రాజెక్ట్ వివరాలు..

హైదరాబాద్ టు శ్రీశైలం రోడ్ వయా నల్లమల ఫారెస్ట్

మొత్తం 62 కిలోమీటర్ల మేర అభయారణ్యంలో 30 అడుగుల ఎత్తులో ఈ కారిడార్ నిర్మించనున్నారు.

ఈ రహదారి నిర్మాణానికి రూ.7,700 కోట్ల ఖర్చవుతుందని అంచనా

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి శ్రీశైలం వరకు కారిడార్ వెళ్తుంది.

శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో ప్రత్యేక ఆకర్షణగా ఐకానిక్ వంతెనను కూడా నిర్మించనున్నారు.

ప్రాజెక్టు నిర్మాణానికి 370 ఎకరాల భూమి అవసరం.

వన్యప్రాణులకు ఇబ్బందులు లేకుండా.. వృక్ష సంపదకు నష్టం కలుగకుండా భూసేకరణకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తయి.. అందుబాటులోకి వస్తే.. ప్రయాణ ఇబ్బందులు దూరం

ప్రస్తుతం రాత్రి వేళల్లో అభయారణ్యంలో వాహనాలపై నిషేధం ఉంది. 30 అడుగుల ఎత్తులో ఉండే కారిడార్ వల్ల.. ఆ నిషేధాన్ని ఎత్తివేయవచ్చు. 30 అడుగుల ఎత్తులో కారిడార్ ఉండడం వల్ల.. వన్యప్రాణులకు రోడ్డు ప్రమాదాల నుంచి భద్రత కలుగుతుంది.

ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాంతం రవాణా, పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఫ్లైఓవర్ మధ్యలో వాహనాలు ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ సూచించింది. లైటింగ్ అధికంగా ఉంటే వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. మొత్తంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేవాళ్లతో పాటు, ఏపీకి వెళ్లేవాళ్లకు కూడా ఈ కారిడార్ వల్ల సమయం కలిసి వస్తుంది.

## అమరావతికి వైసీపీ జై...

విజయవాడ, మార్చి 4, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మూడు రాజధానుల నినాదం. ఈ నినాదంతోనే ఎన్నికలకు వెళ్లిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఈ నినాదం వల్లనే ఓడిపోయామని వారు అంగీకరించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏకైక రాజధాని.. అది కూడా అమరావతి అన్న నినాదంతో ఎన్నికలకు వెళ్లింది. ఘన విజయం సాధించింది. వచ్చే ఐదేళ్లలో అమరావతికి ఓ రూపు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో వైసీపీ విధానం ఏమిటన్నదానిపై ఆసక్తి ఏర్పడింది. మార్చుకుంటారా ... మూడు రాజధానులకే కట్టుబడి ఉంటారా అని చర్చించుకోవడం ప్రారంభించారు. ఈ సమయంలో మాజీ మంత్రి బొత్స కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో రాజధాని అంశంపై దుమారం రేగిన తర్వాత బొత్స సత్యనారాయణ ఇద తరహాలో బయట మాట్లాడారు. మూడు రాజదానుల విధానానికే కట్టుబడి ఉన్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బొత్స సూటిగా సమాధానం ఇవ్వలేదు. మూడు రాజధానుల విధానం అనేది అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయం అన్నారు. ఇప్పుడు మళ్లీ త మపార్టీ మూడు రాజధానులకే కట్టుబడి ఉందా లేదా అన్నది తాము పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బొత్స సత్యనారాయణ .. కొద్ది రోజుల కిందట తమ విధానం మూడు రాజధానులేనని చెప్పారు. అయితే ఇప్పుడు ఆ విధానానికి కాలం చెల్లిందని.. మళ్లీ పార్టీలో చర్చిస్తామన్నారువైసీపీ 2019 ఎన్నికలకు ముందు రాజధానిని మార్చబోమని ప్రజలకు హామీ ఇచ్చింది. అయితే ఎన్నికలు అయ్యాక మూడు రాజధానులు అని చెప్పి విశాఖకు పాలనను తీసుకెళ్లాలని అనుకున్నారు. కానీ ఐదేళ్ల కాలంలో ఆ పని చేయలేకపోయారు. ఈ మధ్య కాలంలో ఎన్నో వివాదాలు వచ్చాయి. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని ఇంకా అద్భుతంగా నిర్మిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చారన్న విమర్శలు వచ్చాయి. అసెంబ్లీలో అమరావతిని ఏకగ్రీవంగా ఆమోదించి కూడా జగన్ .. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులని మార్చారని విమర్శలు వచ్చాయి. అయితే వైసీపీ మాత్రం ముందుకే వెళ్లింది. జ్యుడిషియల్ క్యాపిటల్ గా ప్రకటించిన కర్నూలులోనూ... ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటించిన విశాఖలోనూ వైసీపీకి ఒక్క సీటు కూడా రాలేదు. దాంతో ప్రజలకు ఆ నినాదం నచ్చలేదని అర్థమైంది. అయితే వైసీపీ ఎన్నికల తర్వాత మూడు రాజధానుల నినాదం ఎత్తడం లేదు. అదే సమయంలో అమరావతికి కూడా వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. కానీ మద్దతుగా కూడా మాట్లాడటం లేదు. ఈ క్రమంలో బొత్స వ్యాఖ్యల ప్రకారం పార్టీలో చర్చించి అమరావతిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## సాయిరెడ్డి సైలెంట్ పాలిటిక్స్...

విశాఖపట్టణం, మార్చి 4, సైలెంట్ పాలిటిక్స్ సాగించడం ఓ కళే. ఔను.. అలా సైలెంట్ గా తమ పని తాము చేసుకుంటూ, మరోవైపు పాలిటిక్స్ లో అంతా చక్కబెట్టడం కొందరు నేతలకు అలవాటేనట. ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు.. రాజకీయ విశ్లేషకులు. పాలిటిక్స్ నుండి సైడ్ అయినప్పటికీ అంత త్వరగా ఆ వాసన పోదని చెప్పవచ్చు. ఏపీ రాజకీయ ముఖచిత్రంలో ఆ నేత కీలకంగా వ్యవహరించారు. ఏం జరిగిందో ఏమో కానీ, రాజకీయాల నుండి సైడ్ అయ్యారు. సాగు పనుల్లోకి వెళ్తున్నట్లు చెప్పిన ఆ నేత అప్పుడప్పుడు తళుక్కున మెరుస్తున్నారు. ఇంతకు ఆ నేత ఎవరో కాదు.. మాజీ ఎంపీ, మాజీ వైసీపీ నేత విజయసాయి రెడ్డి. వైసీపీని స్థాపించిన సమయం నుండి మాజీ సీఎం జగన్ కు అన్నీ తానై వ్యవహరించారు సాయిరెడ్డి. జగన్ అడుగులో అడుగులు వేశారు.. పార్టీకి విధేయుడిగా కొనసాగారు. అదే రీతిలో జగన్ కూడా సాయిరెడ్డికి అంతే ప్రాధాన్యత కల్పించారు. వైసీపీ అధికారంలోకి రాగానే కొన్ని నెలలు నెంబర్ ? 2 స్థానంలో సాయిరెడ్డి పేరు వినిపించింది. అయితే పార్టీని బలోపేతం చేసే భాద్యతను భుజాన ఎత్తుకున్న సాయిరెడ్డి పలు జిల్లాలలో పర్యటించారు. ఎన్నికల సమయంలో సాయిరెడ్డి నెల్లూరు ఎంపీగా పోటీచేశారు. అప్పటికే రాజ్యసభ సభ్యుడిగా గల సాయిరెడ్డి, తన స్వంత జిల్లా నెల్లూరులో అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కానీ ఓటమి పాలయ్యారు. ఎన్నికలలో వైసీపీ ఘోర ఓటమి చెందగా, సాయిరెడ్డి కొద్దిరోజులు పార్టీకి దూరంగా ఉన్నారు. కానీ ఢిల్లీ పాలిటిక్స్ లో చక్రం తిప్పగల సత్తా ఈయన సొంతం. జగన్ కు అన్నీ తానై నడిచిన సాయిరెడ్డి ఎవరూ ఊహించని రీతిలో రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. అంతటితో ఆగక తన రాజ్యసభ పదవి నుండి కూడా సైడ్ అయ్యారు. తనకున్న ఎంపీ పదవితో ఢిల్లీలో పలుకుబడి పెంచుకున్న సాయిరెడ్డి, వైసీపీకి దూరం కావడం నష్టమేనంటారు విశ్లేషకులు. తాను ఇక రాజకీయాల జోలికి రానని, సాగు పనుల్లో నిమగ్నం కానున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే సాయిరెడ్డి రాజీనామాపై జగన్ సంచలన కామెంట్స్ చేశారు. రాజకీయాలలో క్యారెక్టర్ ముఖ్యమని జగన్ చెప్పగా, అందుకు సాయిరెడ్డి తనకు క్యారెక్టర్ ఉంది కాబట్టే ఏ ప్రలోభాలకు లొంగలేదని చెప్పుకొచ్చారు. అంతేకాదు వైఎస్ ఫ్యామిలీ ఆస్తుల వివాదం ఓ వైపు సాగుతుండగా, మరోవైపు జగన్ కు దూరమైన సాయిరెడ్డి హైదరాబాద్ లో షర్మిళ ను కలవడం కూడా రాజకీయ దుమారం రేపింది. అయితే రాజీనామా చేసిన కొద్దిరోజులు రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు సాయిరెడ్డి కనిపించినా, తన దగ్గరి నేతలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పలు పోస్టులు పెడుతున్నారు. ఇది ఆయనకు ఉన్న ఢిల్లీ పరిచయాలు కావడంతో శుభాకాంక్షలు తెలుపుతున్నారని భావించవచ్చు. అయితే ఆదివారం సాయిరెడ్డి ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అది కూడా తెలంగాణ పర్యటనకు వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ జీని స్వాగతం పలికేందుకు సాయిరెడ్డి కూడా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చారు. తనకున్న పాత పరిచయాల ద్వారా సాయిరెడ్డి స్వాగతం పలికేందుకు వచ్చారని చెప్పవచ్చు. ఉపరాష్ట్రపతిని స్వాగతం పలికేందుకు వచ్చిన సాయిరెడ్డి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, వైసీపీకి చెందిన కొందరు నెగిటివ్ పోస్టులు పెట్టడం విశేషం. సాగు పనుల్లో ఉన్న సాయిరెడ్డి, నేరుగా ఎయిర్ పోర్టుకు వచ్చారని ఆ కామెంట్స్ సారాంశం. రాజకీయాలకు దూరంగా ఉంటారన్న సాయిరెడ్డి బీజేపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని కూడా కొందరు ప్రచారం సాగించారు. ఇన్ని రోజులు వైసీపీ బలోపేతానికి పని చేసిన సాయిరెడ్డిని ఉద్దేశించి వైసీపీకి చెందిన కొందరు ఇలా ప్రచారం చేయడం విశేషం. పాలిటిక్స్ కి దూరమైనంత మాత్రాన వ్యక్తిగత పరిచయాలు ఉండవా అంటూ మరికొందరు సాయిరెడ్డికి అనుకూలంగా కామెంట్స్ చేస్తున్నారు. ఏదిఏమైనా పాలిటిక్స్ కి గుడ్ బై చెప్పిన సాయిరెడ్డి, మున్ముందు న్యూటర్న్ తీసుకుంటారేమోనన్న కోణంలో ప్రచారం ఊపందుకుంది.

### పడిపోతున్న ఫెర్టిలిటీ రేటు

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి: మార్చి 4,** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఫర్టిలిటీ రేటు క్రమంగా తగ్గుతోంది. ఇది భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే గణనీయమైన ధోరణిని సూచిస్తోంది. ఫర్టిలిటీ రేటు అనేది ఒక స్త్రీ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందనే సూచిక. ఈ రేటు తగ్గడం వల్ల జనాభా వృద్ధి, సామాజిక?ఆర్థిక పరిస్థితులపై ప్రభావం పడుతుంది. తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, తెలంగాణలో ఫర్టిలిటీ రేటు 1.8కి పడిపోయింది. ఇది రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి (2014) గణనీయమైన తగ్గుదలను చూపిస్తోంది. 2015?16)లో ఈ రేటు 1.9గా ఉండగా, దీనికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో (2011 సమయంలో) ఇది 1.8?2.0 మధ్య ఉండేది. నగరీకరణ: హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో జీవనశైలి మార్పులు, విద్య, ఉపాధి అవకాశాలు పెరగడం. విద్య, అవగాహన: మహిళల్లో విద్యాస్థాయి పెరగడం, కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన పెరగడం. వివాహ వయస్సు పెరుగుదల: ఆలస్యంగా వివాహాలు జరగడం వల్ల పిల్లల సంఖ్య తగ్గుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫర్టిలిటీ రేటు ఔఈఊఞ?5 ప్రకారం 1.7కి తగ్గింది, ఇది ఔఈఊఞ?4లో 1.8గా ఉండేది. దీని అర్థం ఈ రాష్ట్రంలోనూ జననాల సంఖ్య స్థిరంగా తగ్గుతోంది. ఈ రాష్ట్రంలో తగ్గుదలకు కారణాలు తెలంగాణతో సమానంగా ఉన్నప్పటికీ, కొన్ని అదనపు అంశాలు కూడా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మార్పు: గ్రామీణ ప్రాంతాల్లో కూడా కుటుంబ నియంత్రణ పద్ధతుల వినియోగం పెరగడం. ఆర్థిక ఒత్తిడి: జీవన వ్యయం పెరగడం వల్ల చిన్న కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రభుత్వ విధానాలు: కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు మెరుగుపడటం. భారతదేశంలో జనాభా స్థిరీకరణకు అవసరమైన రీప్లేస్‌మెంట్ రేటు 2.1 కాగా, తెలంగాణ (1.8), ఆంధ్రప్రదేశ్ (1.7) రెండూ ఈ స్థాయి కంటే తక్కువగా ఉన్నాయి.

# రాజంపేటలో ఎవరికి వారే...

కడప, మార్చి 4,ఉమ్మడి కడప జిల్లాలో మొదట గెలిచే స్థానం రాజంపేటే అని.. ఎన్నికల ముందు కూటమి పార్టీలు లెక్కలేసుకున్నాయ్. కట్ చేస్తే రాష్ట్రం అంతా కూటమి గాలి వీస్తే.. రాజంపేటలో మాత్రం ఓటమి ఎదురైంది.లోకల్ వర్సెస్ నాన్ లోకల్ ఫైట్.. రాజంపేటలో సైకిల్‌ను ఇబ్బందిపెట్టాయ్. ఐతే అధికారంలోకి వచ్చాక కూడా సేమ్ సీన్. ముగ్గురు నేతలు.. ఎవరికి వారే అనేట్లు వ్యవహరిస్తుండడంతో.. కేడర్ కన్ఫ్యూజన్‌లో పడింది. ఇంచార్జి ప్లీజ్ అంటోంది.. ఇంతకీ రాజంపేటలో ఏం జరుగుతోంది..కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో.. జనాల్లో ఆశలు పెరుగుతున్నాయ్. దీంతో జనాలకు దగ్గరగా ఉండాలని.. జనాల్లో ఉండాలని నేతలకు సూచిస్తున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. పెన్షన్ల పంపిణీ నుంచి.. ప్రతీ ప్రభుత్వ కార్యక్రమంలో కచ్చితంగా పాల్గొనాలని సూచిస్తున్నారు. ఇదే ఇప్పుడు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కొత్త కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తోంది.రాష్ట్రంలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతలు పర్యటనలతో హడావుడి చేస్తుంటే.. రాజంపేటలో మాత్రం సీన్ కాస్త తేడాగా కనిపిస్తుందనే చర్చ జరుగుతోంది. కూటమి ప్రభంజనంలోనూ రాజంపేట స్థానాన్ని వైసీపీ నిలబెట్టుకోగా.. అక్కడ టీడీపీ తరఫున ముగ్గురు నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఐతే తమకు తామే అన్నట్లు ఎవరికి వారే ఉండడంతో.. ఆ ముగ్గురిలో ఎవరిని పిలవాలో తెలియక.. అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలను ముగించేస్తున్నారు. దీనిపై సొంత పార్టీలోనే కొత్త చర్చ జరుగుతుందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.కడప జిల్లాల్లో పసుపు జెండా ఫస్ట్ ఎగిరేది రాజంపేటలోనే అనుకున్నారు ఎన్నికల ముందు ! ప్రతీ ఎంపీ నియోజకవర్గాన్ని జిల్లా చేసిన మాజీ సీఎం జగన్.. రాజంపేటకు బదులు రాయచోటిని జిల్లా కేంద్రంగా మార్చారు. దీనిపై పెద్ద దుమారమే రేగింది అప్పట్లో ! దీంతో జగన్ మీద వ్యతిరేకతతో కూటమి వైపే జనం ఉంటారని లెక్కలేసుకున్నారుకట్ చేస్తే సీన్ రివర్స్ అయింది. లోకల్ పార్టీ లీడర్లను పక్కన పెట్టి.. పక్క నియోజకవర్గం నుంచి నేతను తీసుకొచ్చి రాజంపేట బరిలో దింపారు చంద్రబాబు. టీడీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఉన్న చమ్మర్తి జగన్ మోహన్ రాజు.. రాజంపేట సీటుపై ఆశలు పెట్టుకున్నారు. ఇక మేడా మల్లికార్జున్ రెడ్డి సోదరుడు విజయ శేఖర్ కూడా యాక్టివ్‌గా పనిచేశారు.ఇద్దరినీ కాదని.. రాయచోటికి చెందిన సుగవాసికి టికెట్ ఇచ్చి బరిలో నిలిపారు చంద్రబాబు.

అందరూ కలిసి పనిచేయాలని అధినేత సూచించినా.. వర్కౌట్ కాలేదు. గెలిచే అవకాశం ఉన్న స్థానాన్ని కోల్పోయింది టీడీపీ. పైగా ఇప్పటికీ రాజంపేట ఇంచార్జి ఎవరనేది క్లారిటీ లేకపోవడంతో.. పార్టీకి కొత్త సమస్యలు వస్తున్నాయట.రాజంపేటలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్ కనిపిస్తోంది. ముగ్గురు నేతలు ఎవరికి కోసం వాళ్లే అన్నట్లుగా పనులు కానిచ్చేస్తున్నారనే టాక్ నడుస్తోంది. గత ఎన్నికల్లో రాజంపేట నుంచి పోటీ చేసిన సుగవాసి బాలసుబ్రమణ్యం, చమర్తి జగన్మోహన్ రాజు.. ఇద్దరూ రాయచోటి వాసులే ! లోకల్‌గా కేడర్ ఈ ఇద్దరితో కలవలేకపోతుందనే ప్రచారం నడుస్తోంది.ఇక వైసీపీ నేత మేడా మల్లికార్జున్ రెడ్డికి.. విజయ శేఖర్ రెడ్డి వరుసకు సోదరుడు. మల్లికార్జున్ రెడ్డి వైసీపీలో బలమైన నేత ఉండడం.. విజయ శేఖర్ రెడ్డికి మైనస్. ఐతే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలో టాప్‌లో ఉన్నారు. ఇలా ముగ్గురు నేతలకు ప్లస్‌లు, మైనస్‌లు ఉన్నాయ్. ఐతే ఈ ముగ్గురు నేతల్లో.. ఎవరికీ అధికారులు సరిగ్గా రెస్పాండ్ కావట్లేదనే టాక్ వినిపిస్తోంది. దీంతో పనులు జరగడం కష్టం అవుతుందని స్థానిక కేడర్ అంటోంది. ఇదే విషయాన్ని చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లింది.కొంత టైమ్ ఇస్తే.. అన్నీ సెట్ అవుతాయని.. రాజంపేట స్థానిక కేడర్‌కు చెప్పారట చంద్రబాబు. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ జరగబోతుండగా.. ఆ పదవులతో పాటు రాజంపేట ఇంచార్జిని కూడా నియమించే అవకాశాలు ఉన్నాయనే టాక్ నడుస్తోంది.

అప్పుడు కుదరకపోతే.. కడపలో జరగబోయే మహానాడులోపు రాజంపేటకు ఓ లీడర్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది.నిజానికి ఎమ్మెల్యేలు, నేతలంతా జనాల్లోనే ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను జనాలకు చేరువ చేయాలన్నది చంద్రబాబు ఉద్దేశం. ఇప్పుడు ఇంచార్జి లేకపోవడంతో రాజంపేటలో అది జరగట్లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఇక అటు రాజంపేటలోని పరిస్థితులను.. లోకేష్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. 2014లో కడప జిల్లా అంతా వైసీపీ హవా నడిచిన సమయంలోనూ.. రాజంపేటలో టీడీపీ విజయం సాధించింది.అలాంటిది కూటమి ప్రభంజనంలో నెగ్గలేకపోయింది. లోకల్‌గా లుకలుకలే దానికి కారణం అన్నది చాలామంది అభిప్రాయం. ఇప్పటికైనా రాజంపేటలో మూడుముక్కలాటకు బ్రేక్ చెప్పి.. ఇంచార్జిని నియమిస్తే సైకిల్ ట్రాక్‌లో పడే చాన్స్ ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.

# ఒక్కసారి.. ఒకే ఒక్కసారి... ఆశావహుల వేడ్కోలు

గుంటూరు, మార్చి 4, ఏపీ అసెంబ్లీ లాబీల్లో ఎమ్మెల్సీ ఆశావహుల కోలాహలం కనిపించింది. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పేషీల దగ్గరకు ఆశావహులు క్యూ కట్టారు. అసెంబ్లీ లాబీల్లో పిఠాపురం వర్మ, కేఈ ప్రభాకర్, జవహర్ తనయుడు ఆశిశ్, గవిరెడ్డి రామానాయుడు చక్కర్లు కొట్టారు. మరోవైపు పీతల సుజాత, మహ్మద్ నజీర్ కూడా ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటున్నారు. ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఈ నెల 29వ తేదీతో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, అశోక్ బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీ విరమణ చేయనున్నారు. వీరి స్థానాలు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు స్వీకరిస్తున్నారు.ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఇవాళ విడుదలైంది. ఇవాల్టి నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. టీడీపీకి చెందిన ఆశావహులంతా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. 5 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ 5 కూడా కూటమికి దక్కే అవకాశం ఉంది. ఇందులో ఒకటి జనసేన తరపున నాగబాబుకు గ్యారెంటీ అనే సిగ్నల్స్ ఇచ్చారు. మిగిలిన నాలుగింటిలో టీడీపీకే దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు బీజేపీకి అనుకున్నప్పటికీ.. ఆ పార్టీకి ఈసారికి అవకావం లేదని తెలుస్తోంది. టీడీపీ నుంచి ఆ నలుగురు ఎవరు అనే చర్చ నడుస్తోంది.ఆశావహులు అంతా అసెంబ్లీ ప్రాంగణంలోని చంద్రబాబు, లోకేశ్ ఛాంబర్ల చుట్టూ తిరిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీటు కోల్పోయిన వారికే ప్రథమ ప్రాధాన్యం అని టీడీపీ హైకమాండ్ చెబుతోంది. ఈ నేపథ్యంలో దేవినేని ఉమ, బుద్ధా వెంకన్న, కొమ్మాలపాటి శ్రీధర్, మోపిదేవి వెంకటరమణ, బీద రవిచంద్ర, పీతల సుజాత..ఇలా పలువురి సీనియర్ల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి.ప్రస్తుతం సీనియర్ నేతలు రిటైర్ అవుతున్నారు. యనమల రామకృష్ణుడు, బీటీ నాయుడు, అశోక్ బాబు, దువ్వారపు రామారావు ఉన్నారు. వీరికి రెన్యువల్ ఉంటుందా అనేదానిపై ఇప్పటివరకు క్లారిటీ రాని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. 10వ తేదీ నామినేషన్ల దాఖలుకు ఆఖరి తేదీ. ముఖ్యమంత్రి చంద్రబాబు 5, 6 తేదీల్లో ఢిల్లీ వెళు_న్నారు.బీజేపీ హైకమాండ్ ఏదైనా ఒక స్థానం కోరుతుందా? అనేదానిపై ఈ పర్యటనలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత ఎవరెవరికి ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలి అనేదానిపై చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకుంటారు. దీనిపై 9వ తేదీన చంద్రబాబు నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రపంచ వీరుడు, కమ్యూనిస్టు యోధుడు, నాజీల బూజు దులిపిన నాయకుడు జోసెఫ్ స్టాలిన్ -నేడు ఆయన వర్ధంతి



హద్దులు దాటిన అత్యంత సామ్రాజ్యవాద కాంక్ష కలిగి ప్రపంచానికి ఒక శత్రువు గా మారిన హిట్లర్ ని రష్యా భూభాగం నుండి తరిమి కొట్టి స్టాలిన్ అంటే భయంతో ఆత్మహత్య చేసుకొని మరణించేలా చేసిన మహావీరుడు స్టాలిన్. నేడు సామ్రాజ్యవాదం ఉగ్రవాదం రూపంలో మన దేశాన్ని చుట్టుముడుతున్న అప్పుడు, అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశం ప్రపంచం పై పెత్తనం కొరకు వివిధ దేశాల పై దాడులకు ఎగబడుతున్న అప్పుడు మన దేశంలో ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా మారాల్సి వస్తున్నప్పుడు స్టాలిన్ లాంటి మహా వీరుల చరిత్రను దేశాంతర బాహ్య శత్రువులను మట్టికరిపించిన తీరును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అది మాత్రమే కాదు ఒక సామాన్య చెప్పులు కుట్టేవాడి కడుపులో పుట్టిన స్టాలిన్ 12 ఏళ్ల పాటు సోవియట్ రష్యాను పాలించడం, ప్రపంచంలో అగ్ర దేశంగా నిలబెట్టడం వంటి పరిణామాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం, ఎంతో ఉత్తేజకరం.స్టాలిన్ 18 డిసెంబర్ 1878లో జార్జియా లో జన్మించారు. ఈయన పూర్తి పేరు జోసఫ్ వవిస్సారి నోవిక్ స్టాలిన్. ఈయన 9 ఏళ్ల ప్రాయంలో పాఠశాలలో చేరారు.1888 నుండి 1894 వరకు పాఠశాల విద్యను అభ్యసించారు. స్టాలిన్ 15 ఏళ్ల వయసులో రష్యన్ జాతీయ వ్యామోహాన్ని బోధించే బోధనా ఆలయంలో చేరాడు. అక్కని పద్ధతులు చాలా కఠినతరంగా ఉండేవి నిషిద్ధ గ్రంథాలు చదివిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వారు. అయినప్పటికీ స్టాలిన్ నిషిద్ధ గ్రంథాలను అభ్యసించేవాడు. మార్క్స్ గ్రంథానికి ఆకర్షితుడయ్యాడు. ఆ ప్రభావంతో ఒక రహస్య సోషలిస్టు సంస్థలో చేరాడు. రైల్వే కార్మికులను సంఘటిత పరిచేందుకు తోడ్పడ్డాడు దానితో 1899లో బోధనఆలయం నుండి బహిష్కరించబడ్డారు. స్టాలిన్ ఒక మార్క్సిస్టు గా మారటం లో ఆ బోధనాలయం కఠిన ప్రవర్తన ప్రభావం చూపింది. స్టాలిన్ యొక్క తెగువకు తోటి కామ్రేడ్స్ స్టాలిన్ నామకరణం చేశారు. 1904లో ఏకార్తిన స్వానిడ్జ్ నో వివాహమాడాడు అని అనారోగ్య కారణంగా మూడేళ్ల అనంతరం మరణించింది. 1917వ సంవత్సరంలో సోషలిస్టు విప్లవం అనంతరం రెండుసార్లు మినిస్టర్ గా సేవలందించారు. 1917 నుండి 23 వా సంవత్సరం వరకు జాతులు కమిషార్ గా 1919 నుండి 1923 వ సంవత్సరం వరకు కార్మికులు మరియు రైతుల పరిశీలకులుగా పని చేశారు. 1922 నుండి 1953 వ సంవత్సరం వరకు అనగా తుది శ్వాస విడిచే వరకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా అనగా 31 సంవత్సరాలు చేశారు. ప్రధాన నిర్ణయ అధికారం గల పొలిట్బ్యూరోలో కొనసాగారు. 1941 నుండి ఆంధ్ర 53 వ సంవత్సరం వరకు సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు పరిపాలించిన జార్ చక్రవర్తుల ఆర్థికంగా వెనుకబాటు పట్టేలా చేశారు, వస్తు సంపద నశించి పోయింది, లేదు విద్యా వైద్యం అందుబాటులో లేదు, పరిశ్రమ లు లేమి, నైపుణ్యంగల కార్మికులు లేరు, రవాణా సౌకర్యాలు పూర్తి స్థాయిలో లేవు ఇంతటి క్లిష్ట పరిస్థితుల నుండి మెరుగైన రష్యాను తీర్చిదిద్దటంలో లెనిన్ పాత్ర కీలకంగా ఉంది అయినప్పటికీ 1924వ సంవత్సరం లెనిన్ మరణంతో రష్యా కష్ట పరిస్థితిలో నెట్టివేయబడింది. అటువంటి సందర్భంలో స్టాలిన్ లెనిన్ శవాన్ని భద్రపరచి దాన్ని చూపిస్తూ ప్రజలని అభివృద్ధివైపు ప్రేరేపిస్తూ పాలన ప్రారంభించాడు. స్టాలిన్ దేశాధినేత అయిన అనంతరం మార్క్సిజంలెనినిజం సిద్ధాంతాన్ని ప్రజల ముందు ఉంచాడు, సాహిత్యాన్ని విస్తృత పరచారు, బో లీషి వీక్ పార్టీచరిత్ర ను విశ్వవ్యాపితం చేశాడు. గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని ప్రజల మధ్యన ఉంచారు. సోషలిజం సిద్ధాంతాన్ని విస్తృత పరచడం లో స్టాలిన్ పాత్ర కీలకమైనది. లెనిన్ యొక్క నూతన ఆర్థిక కార్యకలాపాలను కొనసాగించుటకు స్టాలిన్ పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రయత్నం చేశాడు. మొదటి పంచవర్ష ప్రణాళికను 1928వ సంవత్సరంలో ప్రారంభించి 1933 వరకు కొనసాగించాడు ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యంగా పారిశ్రామికరణ పై దృష్టిసారించాడు. ఇనుము, బొగ్గు, పెట్రోలియం, ఉక్కు కర్మాగారాలు, ట్రాక్టర్లు, యంత్రాలు, విద్యుత్ శక్తి, ఆనకట్టల నిర్మాణం వంటి వాటి పై దృష్టిసారించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక 1933 వ సంవత్సరం నుండి ముద్దు 38 వ సంవత్సరం వరకు కొనసాగింది టీవీలో పారిశ్రామికీకరణ కొనసాగిస్తూ నిత్యవసర వస్తువులు ఉత్పత్తి అంతర్ రవాణా సౌకర్యాలు పరిచాడు.1938 వ సంవత్సరం లో మూడవ పంచ వర్ష ప్రణాళిక లో సాంకేతిక అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. సహజ వనరుల వినియోగం వ్యవసాయ వృద్ధి కూడా ముఖ్యమైన వాటి గా పరిగణించాడు. దేశంలో నిర్బంధ ఉచిత విద్యా విధానం లోక తీసుకొచ్చాడు మహిళలకు సమాన అవకాశాలు రాజకీయంగా, శాసన పూర్వకంగా అమలుపరిచాడు. శ్రామికవర్గ నియంతృత్వం స్థాపన లక్ష్యంగా పాలను కొనసాగించాడు శాసన కార్యనిర్వాహక న్యాయ శాఖలను క్రమబద్ధీకరించాడు రష్యాను సోవియట్ సోషలిస్టు యూనియన్ రిపబ్లిక్ గా తీర్చిదిద్దాడు. సోవియట్ రష్యాను ప్రపంచ దేశాల్లో ఒక అగ్రరాజ్యంగా నెలకొల్పాడు.ఇదిలా ఉండగా అత్యంత సామ్రాజ్య కాంక్ష కలిగినటువంటి హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధంలో భాగంగా1941వ సంవత్సరం లో నాజీ దళాలను రష్యా భూభాగంలోకి పంపించాడు లక్షలాది మంది సైనికులు ఏం చుట్టుముట్టారు అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో స్టాలిన్ సమయస్ఫూర్తితో ధైర్యంతో వ్యవహరించి 1944వ సంవత్సరంలో సోవియట్ సరిహద్దుల నుంచి జర్మనీ హిట్లర్ యొక్క నాజీ దళాలను తరిమి కొట్టాడు అప్పటికే ముస్సోలినీ వధించబడిన వార్త విన్నా హిట్లర్ తనకి అటువంటి పరిస్థితి రాకూడదని ముందు జాగ్రత్తగా ఆత్మహత్య చేసుకొని మరణించాడు. ముస్సోలినీ అంతం తో ఫాసిస్టులు శకం, హిట్లర్ అంతం తో నాజీల శకం ముగిశాయి. మన ముందు తరాల వారి అనుభవాలు మనకు గుణపాఠాలు కావాలి. మనము నేర్చుకున్న పాఠాలు మన భవితవ్యాన్ని తీర్చిదిద్దాలి. యుద్ధం వద్దు శాంతి ముద్దు అని నినదించాలి. ఉగ్రవాద విష కోరాలనుండి బయట పడాలి. దేశ సమగ్రతకై కృషి చేయాలి. మనలో ఇంతటి ప్రేరణ నింపిన స్టాలిన్ 1953వ సంవత్సరంలో మార్చి 5 వ తేదీన మరణించారు.

# జీడీపీతో పాటు తలసరి ఆదాయం పెరగాలి

విదేశాలతో దౌత్యసంబంధాలు, వాణిజ్య వ్యూహాలు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి సహకరిస్తున్నాయి. కొన్ని దేశాలు స్వతంత్రంగా ఎదుగుతున్నాయి. కొన్ని దేశాలు ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆయుధాల వ్యాపారం చేస్తూ, ఇతర దేశాల సంపదను కొల్లగొడుతూ, తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకుంటున్నాయి. భారతదేశం అనాదిగా విదేశీయుల దౌర్జన్యానికి, దోపిడీకి గురవుతున్నా, నిరంతరం న్యాయంగా జీవించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారత ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నించడం శుభపరిణామం.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంవలన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్‌ల వలన భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం చవిచూస్తున్న తరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి.భారతదేశంలో అపారమైన సహజ వనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జల సంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు. భారత దేశంలో ఎన్నో పర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి.హిందూ మహా సముద్రం అరేబియా సముద్రం, బంగాళాఖాతం సరిహద్దులుగా 7500 కి.మీ పొడవైన సముద్ర తీరప్రాంతం మనకుంది. మానవ వనరులకు కొదవలేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారతదేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయ క్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలో పండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారతదేశంలో ఉన్నాయి. అయితే పరదాస్యం నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలకు దగ్గరవుతున్నా, ఆర్థికంగా బలోపేతమవుతున్నా ఇంకా భారతదేశం వర్ధమాన దేశంగానే పరిగణింపబడడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలో ఉంది. మన ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన శైలిని కలిగి ఉంది. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా, ప్రైవేటు సంస్థలే పటిష్ఠమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలకభూమిక పోషిస్తున్నాయి.భారతదేశం స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారతదేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. బ్యాంకింగ్, టెక్నాలజీ, హోటల్స్, టెలీ కమ్యూనికేషన్ మొదలైనవి సేవా రంగానికి సంబంధించినవి. భారత జిడిపిలో వ్యవసాయం సుమారు 18% కలిగి ఉంది. భారత ఆర్థిక వ్యవస్థలో 13 నుండి 14% వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత్ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా.ప్రపంచదేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం విశేషం. జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి భారత ఆర్థిక వ్యవస్థ 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని జపాన్‌ను అధిగమించి, సమీప భవిష్యత్తులో 5 ట్రిలియన్ల యుఎస్ డాలర్లకు చేరడం కష్టసాధ్యంకాదని ఆర్థిక పండితుల అంచనా. దశాబ్దకాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠవంతమై త్వరలో 5 ట్రిలియన్ల డాలర్ల మార్కును చేరుకుని మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడు ట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు దీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీపడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడడం ముదావహం. ఐఎంఎఫ్ డేటా ప్రకారం ఆర్థికపరంగా భారత్ తర్వాత స్థానాలను యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రెజిల్ దేశాలు ఆక్రమించాయి. జిడిపి వృద్ధిరేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89 వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం 2936 యుఎస్ డాలర్లు (2 లక్షల 55 వేల రూపాయలు)గా అంచనా వేయబడింది. లగ్జెంబర్గ్, సింగపూర్, ఖతార్, ఐర్లాండ్, నార్వే, స్విట్జర్లాండ్‌లు అధిక తలసరి ఆదాయంతో ధనిక దేశాలుగా పేరొందాయి.దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ ఉఆఖ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు.దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.2024-25 మూడవ త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) జీడీపీ వృద్ధి 6.2 శాతానికి పెరిగింది. ఇది రెండవ త్రైమాసికంలో సవరించిన 5.6 శాతం నుంచి పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.5 శాతంగా అంచనా. అయితే 2023-24 ఆర్థిక వృద్ధి రేటును 12 ఏళ్ల గరిష్ట స్థాయి అయిన 8.2 శాతానికి సవరించారు. మరో ముఖ్యమైన పరిణామం ఏమిటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్-జనవరి) మొదటి 10 నెలలకు ద్రవ్య లోటు రూ. 11.70 లక్షల కోట్లుగా ఉంది. ఇది వార్షిక లక్ష్యంలో 74.5 శాతంగా ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూల సంకేతాలను చూపడంలో ప్రైవేట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తోంది. దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుంది.

# పిల్లల్ని కనండి.... మహాప్రభో...

చెన్నై, మార్చి 4, చైనాలో జనాభా సంక్షోభం ఏర్పడింది. జనాభాను పెంచడానికి ఆ దేశం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఉద్యోగులకు సరికొత్త అవకాశాలు కల్పిస్తోంది. ఇక జపాన్ కూడా అదే పని చేస్తోంది. దక్షిణ కొరియాలోను జనాభా సంక్షోభం తీవ్రంగా ఉంది.. ఇక మన దేశంలో అలాంటి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. భవిష్యత్తులో ఇలాంటి దుస్థితి ఉండదన్న గ్యారెంటీ లేదు మన దేశానికి వస్తే దక్షిణ భారతదేశంలో జనాభా సంక్షోభం ఉంది. అందువల్లే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పిల్లల్ని కనాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. వీలైనంతమంది ఎక్కువ పిల్లల్ని కంటే బాగుంటుందని.. వినియోగదారుల మార్కెట్ పెరిగి రాష్ట్రాలు బాగుపడతాయని చెబుతున్నారు. జనాభా ఎక్కువగా ఉండటం వల్లే ఉత్తర భారత దేశంలో పార్లమెంటు స్థానాలు ఎక్కువగా ఉన్నాయని.. ఆ రాష్ట్రాలకు చెందిన నాయకులే దేశాన్ని పరిపాలిస్తున్నారని వారు చెబుతున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు ఉన్న నేపథ్యంలో పార్లమెంటు స్థానాల గురించి మాట్లాడకపోయినప్పటికీ.. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం నేరుగా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. త్వరలో తమిళనాడు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో స్టాలిన్ పార్లమెంటు స్థానాలు, హిందీ వ్యతిరేక అంశాలను తెరపైకి తెచ్చారు. ప్రస్తుతం తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారంలో ఉంది. ముఖ్యమంత్రిగా స్టాలిన్ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానానికి వ్యతిరేకంగా డీఎంకే కార్యకర్తలు అక్కడ ఉద్యమం చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రంపై హిందీని బలవంతంగా రుద్దకూడదని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై హిందీతో రాసిన అక్షరాలను నలుపు రంగుతో తుడిచివేస్తున్నారు.త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మరోసారి అధికారం దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తమ ప్రభుత్వం చేసిన తప్పులను డైవర్ట్ చేయడానికి తెలివిగా జాతీయ అంశాలను ఎంచుకుంటున్నారు.. రాజకీయ ప్రాబల్యం తగ్గిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని.. అప్పుడే దక్షిణ భారత దేశంలో తమిళనాడు కీలకంగా ఉంటుందని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమిళనాడులో జరిగిన ఓ సభలో స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు."గతంలో కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేశాం. ఇప్పుడు పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్నాం. అందువల్లే ప్రజలు నా మాట వినడానికి కోరుతున్నామని" స్టాలిన్ పేర్కొన్నారు.. స్టాలిన్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపి, ఇతర పార్టీలు భిన్నంగా స్పందిస్తున్నాయి. "డీఎంకే ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక కుంభకోణాలు జరిగాయి. ఇప్పుడు ఎన్నికల్లో ఆ విషయం బయటపడుతుందని స్టాలిన్ భయపడుతున్నారు. అందువల్లే డైవర్ట్ పాలిటిక్స్ కు తెర తీశారు. ఇప్పటికే డిఎంకె నేతలపై ఈడీ కేసులు నమోదు చేసింది. అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు చేసింది. అవినీతి మరకలను తుడిచి వేసుకునే ధైర్యం లేక స్టాలిన్ ఇలాంటి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు మొత్తం తెలుసని" బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.

# కశ్మీర్ లా మారిపోయిన రాజస్థాన్

జైపూర్, మార్చి 4, (న్యూస్ పల్స్) రాజస్థాన్ ఈ పేరు వినిపిస్తే చాలు ఎడారి గుర్తుకువస్తుంది.. మండే ఎండలు, ఇసుక దిబ్బల ప్రాంతం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక మామూలుగా ఫిబ్రవరి నుంచే అక్కడ ఉష్ణోగ్రతలు మండిపోతుంటాయి..

జనాలకు చుక్కలు చూపిస్తుంటాయి.విస్తరించిన ఎడారికి, కనుచూపుమేర కనిపించే ఇసుకదిబ్బలకు నెలవైన రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల నుంచే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ అనధికారిక కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది. అయితే ఇప్పుడు రాజస్థాన్ రాష్ట్రం కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని చురు ప్రాంతం మంచుతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల రాజస్థాన్ లో శుక్రవారం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం మంచు గడ్డలతో నిండిపోయింది. ఫలితంగా అది కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. వడగళ్ల వర్షం కురవడం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ రాగి, సజ్జ, బంగాళదుంప పంటలు కోతకు వచ్చాయి.. ఈ సమయంలో వడగళ్ల వర్షం కురవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.. సాధారణంగా ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ జనజీవనం స్తంభించిపోతుంది..రాజస్థాన్ రాష్ట్రం అంటే నిప్పులు కురిపించే ఎండలు గుర్తుకు వస్తాయి. విస్తరించిన థార్ ఎడారి మదిలో మెదులుతుంది. ఇసుక దిబ్బలు, ఒంటెలతో ఆ ప్రాంతం ఒక రకమైన వాతావరణంలో కనిపిస్తుంది. సాధారణంగా ఫిబ్రవరి నెల నుంచే రాజస్థాన్ రైతులు గొర్రెలు, మేకలు, ఆవులను మేత కోసం ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తుంటారు. జూన్ వరకు కూడా వారు అక్కడే ఉంటారు. ఫిబ్రవరి నుంచి రాజస్థాన్ లో ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగానే నమోదవుతుంటాయి. ఇక మార్చిలో అయితే ఎండలు మండిపోతుంటాయి. ఏప్రిల్, మే నెలల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అయితే ఫిబ్రవరి నెలలో ఎండలు కొట్టాల్సిన రాజస్థాన్ రాష్ట్రంలో.. వడగళ్ల వర్షం కురిసింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల మంచు గడ్డలు పడ్డాయి . దీంతో ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రం లోని కొంత ప్రాంతం హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది. చలికాలంలో ఇక్కడ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుంటాయి. మంచు కూడా విపరీతంగా కురుస్తూ ఉంటుంది. అయితే అలాంటి వాతావరణం ఫిబ్రవరిలో చోటు చేసుకోవడం అక్కడి ప్రజలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాజస్థాన్ రాష్ట్రంలో కురిసిన మంచి వర్షానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. "మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరయ్యే మాకు మంచు వర్షం కాస్త సాంత్వన కలిగించింది. దీనివల్ల మాకు ఎండ నుంచి ఉపశమనం దక్కిందని" సోషల్ మీడియాలో రాజస్థాన్ వాసులు పేర్కొంటున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో నిత్యం భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం మొన్నటి వరకు అక్కడ ఎండలు దంచి కొట్టాయి. అలాంటి చోట మంచు వర్షం కురిసింది. ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది.

# లెక్క తప్పింది?
## ఆఖరి క్షణాల్లో చేజారిన విజయం

విశాఖపట్నం ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మె ల్సీ స్థానం ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసు లు నాయుడు విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మ ఓటమిపాల య్యారు. గాదె శ్రీనివాసులు నాయుడు కౌంటింగ్ తొలి రౌండ్ నుంచి ముందంజలో ఉన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానం నుంచి 10 మంది పోటీ చేయ గా, ఎలిమినేషన్ లో 8 మంది పోటీ నుంచి నిష్క్రమిం చా రు. చివరికి శ్రీనివాసలు నాయుడు, రఘువర్మ మిగలగా... రెండో ప్రాధా న్యత ఓట్ల సాయంతో శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్ 10,068 సాధించి విజయం అందుకున్నా రు.గాదె శ్రీనివాసులు నాయుడుకు 12,035 ఓట్లు పోల య్యాయి. గాదె శ్రీనివాసులు నాయుడు మూడోసారి ఎమ్మెల్సీగా విజయం సాధించారు. గతంలో 2007, 2013లో ఉత్తరాం ధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలు పొందారు.తొలి రౌండ్లో ఫలితం తేలకపోవటంతో రెండో రౌండ్ కౌంటింగ్ నిర్వహించారు. రెండో రౌండ్లో అభ్యర్థి శివప్రసా దరావు, మూడో రౌండ్లో అభ్యర్థి పద్మావతి ఎలిమినేట్ అయ్యారు.అనంతరం నాలుగో రౌండ్లో రాధాకృష్ణ, ఐదో రౌండ్లో సత్యనారాయణ, ఆరో రౌండ్లో శ్రీనివాసరావు, ఏడో రౌండ్లో దుర్గాప్రసాద్, ఎనిమిదో రౌండ్లో సూర్య ప్రకాష్ వరుసగా ఎలిమినేట్ అయ్యారు. మొత్తం 20,783 ఓట్లలో వెయ్యికి పైగా చెల్లని ఓట్లుగా నమోదు అయ్యాయి. మొత్తం 19,813 ఓట్లు లెక్కించారు. ఓట్ల లెక్కింపులో భాగంగా రెండో ప్రాధాన్యత ఓట్లతో గాదె శ్రీనివాసులు విజయం సాధించారు.

మొత్తం 20783 ఓట్లకు పోలింగ్ జరగగా.. ఇందులో 19813 ఓట్లు చెల్లేవిగా గుర్తించారు. ఇందులో తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో గాదె శ్రీనివాసులు నాయుడికి 7210 ఓట్లు రాగా.. కూటమి బలపరచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు 6835 ఓట్లు వచ్చాయి. మూడో స్థానంలో ఉన్న పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరికి 5810 ఓట్లు వచ్చాయి. దీంతో ఫలితం రెండో రౌండ్ లోనే తేలనుంది. మొత్తం లెక్కిస్తున్న ఓట్లలో 2.3 శాతం చెల్లనివిగా తేలడం విశేషం.

ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. మూడు స్థానాల్లోను అభ్యర్థులను బరిలోకి దింప లేదు. మరో వైపు అధికార పక్షమైన కూటమి వర్గాలు ఈ ఎమ్మెల్సీల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు ఈ ఎన్నికల్లో తీవ్రంగా పని చేశారు.

ఎన్నికలకు ముందు ఆరు నెలల నుంచే ప్రణాళిక ప్రకారం రంగంలోకి దిగారు.అయితే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పక్షమైన బీజేపీ పీఆర్టీయు అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడుకు మద్దతు ప్రకటించి ఆ మేరకు పని చేశాయి.

బీజేపీ, దాని అనుబంధ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపు కోసం పని చేశాయి. తక్కిన తెలుగుదేశం, జనసేన శ్రేణులు, ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ వర్మకు మద్దతు ప్రకటించి ఆ మేరకు పని చేశాయి.

ఎమ్మెల్సీ స్థానానికి పోటా పోటీ నెల కొన్నా.. గెలుపు మాత్రం కూటమి బలపరచిన అభ్యర్థుల వైపే ఉండే అవకాశం ఉందని వేసిన అంచనాలు మారా యి.క్షేత్ర స్థాయిలో పని చేసిన విజయం దక్కలేదు.కానీ జరిగిన ఎన్నికలు మాత్రం సాధారణ ఎన్నికలను తలపిం చాయాని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మారుతోన్న టాలీవుడ్...




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 4** ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలామంది నటులు మంచి విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇక ఎంతమంది ఎన్ని విజయాలు సాధించినా కూడా తెలుగు సినిమా ఇండస్ట్రీ స్థాయి అనేది పెరగాలంటే ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తాన్ని మన వైపు తిప్పుకోవాల్సిన అవసరమైతే ఏర్పడింది. సరిగ్గా ఇదే సమయంలో రాజమౌళి లాంటి దర్శకుడు బాలీవుడ్ ప్రేక్షకులను మన వైపు తిప్పే ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యాడు. ఇక ఆయన వేసిన బాటలోనే ప్రతి దర్శకుడు నడుస్తూ ముందుకు సాగడమే కాకుండా భారీ విజయాలను కూడా అందుకోవడం విశేషం?ప్రస్తుతం తెలుగు సినిమా ఇండస్ట్రీ ఇండియన్ సినిమా ఇండస్ట్రీని శాసించే స్థాయికి ఎదిగింది. బాహుబలి సినిమాతో ఒక్కసారిగా ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో తెలుగు సినిమాల హవా ఏంటో చూపించిన రాజమౌళి ఆ తర్వాత చేసిన 'త్రిబుల్ ఆర్' సినిమాతో తెలుగు సినిమా స్థాయిని అమాంతం పెంచేశాడు. ఇక రీసెంట్ గా పుష్ప 2 సినిమాతో అల్లు అర్జున్ సైతం భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ నుంచి వచ్చే సినిమాల స్టామినా ఏంటో బాలీవుడ్ వాళ్లకు మరోసారి తెలిసేలా చేశాడు. ఇక సుకుమార్ డైరెక్షన్ లో వచ్చిన ఈ సినిమా 1850 కోట్లకు పైన కలెక్షన్లను రాబట్టి తెలుగు సినిమా హవా ఎలా ఉంటుందో రుచి చూపించాడు. తెలుగు సినిమా అంటే ఇప్పుడు ఒక స్టాండర్డ్ అయితే ఉంది. పాన్ ఇండియాలో మన సినిమాల కోసం ఎదురుచూసే అభిమానులు ఉన్నారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. మరి ఇలాంటి సందర్భంలో కొంతమంది దర్శకులు మాత్రం మన తెలుగు సినిమాలు రొటీన్ రొట్ట కామెడీ సినిమాలే అంటూ ఇప్పుడు కూడా అవే కమర్షియల్ సినిమాలను చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఒకవైపు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో నెంబర్ వన్ పొజిషన్ ని దక్కించుకోవడానికి తెలుగు సినిమా ఇండస్ట్రీ ముందుకు దూసుకెళ్తుంటే, వీళ్ళు ఇంకా రొటీన్ కమర్షియల్ సినిమాలను చేస్తూ ఇండస్ట్రీని మరోసారి వెనక్కి లాగే ప్రయత్నం చేస్తున్నారు అంటూ కొంతమంది సినిమా మేధావులు సైతం ఆ దర్శకుల మండి పడుతున్నారు.ఇక ఏది ఏమైనా కూడా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ లో మనవాళ్లకు ఒక గొప్ప గుర్తింపైతే ఉంది. ఇక మీదట కూడా అదే గౌరవాన్ని కాపాడుకుంటూ వరుసగా బ్లాక్ బస్టర్ సక్సెస్ లను అందించినట్టైతే ఇండియన్ సినిమా ఇండస్ట్రీని ఏలేది మనమే అని గర్వంగా చెప్పుకోవడంలో ఎంత మాత్రం సందేహమైతే లేదు.ఇక ప్రస్తుతం రాజమౌళి మహేష్ బాబుతో చేస్తున్న పాన్ వరల్డ్ సినిమా మీదనే అందరి దృష్టి అయితే ఉంది. ఈ సినిమా 2027 వ సంవత్సరంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంలో ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ సినిమా కనుక 3,000 కోట్లకు పైన కలెక్షన్లు రాబట్టినట్టైతే ఇక తెలుగు సినిమా ఇండస్ట్రీని ఆపేవారు మరెవరు ఉండరని

# కారు కదిలేది ఎన్నడూ...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**మార్చి 4,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరిలో ఇప్పటికైనా మార్పు రాకపోతే పార్టీ మరొకసారి అధికారంలోకి రావడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆయన ఫాం హౌస్ కు మాత్రమే పరిమితమవుతూ క్యాడర్ ను నిరాశలోనే ఉంచుతున్నారు. సాధారణ ఎన్నికలు జరిగి ఏడాదికిపైగానే అవుతున్నప్పటికీ ఇంకా ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కాకపోవడంతో ఆయనలో మార్పు ఇక వస్తుందని ఇటు క్యాడర్, అటు ప్రజలు నమ్మేందుకు అవకాశం లేదు. ఏడాది నుంచి అప్పుడప్పుడు ఎన్నికలప్పుడు తప్పించి ఆయన జనంలోకి రాలేదు. గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన తప్పిదాలే పార్టీకి శాపంగా పరిణమించాయని చెబుతున్నారు.నేతలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నా ఆయన మాత్రం జనంలోకి రావడానికి ఇష్టపడటం లేదు. కేసీఆర్ గత ఎన్నికల్లో ఓటమిని ఊహించలేదు. తాను అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయని బలంగా నమ్మారు. రాష్ట్ర ఖజానాకు భారంగా పరిణమించినా అనేక పథకాలను ఆయన తీసుకు వచ్చి ప్రజల మనసును గెలుచుకోవచ్చని భావించారు. కానీ జనం ఆయనను నమ్మలేదు. కేవలం సంక్షేమ పథకాలను చూసి మాత్రమే ఓట్లు వేయరన్న విషయం ఎన్నికల అనంతరం తెలిసి వచ్చింది. ఆయన వ్యవహార శైలి ఓటమికి ప్రధాన కారణం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా బయటకు రాకపోవడంతో పాటు వారిని కలిసేందుకు ఇష్టపడక పోవడంతో జనం తమ ఓటుతో తీర్పు చెప్పారు.. అయినా నేటికీ ఆయనలో మార్పు రాలేదు. జనంలో ఉండి వారి సమస్యలను వింటేనే దగ్గరవుతారు. ఏడాది వరకూ వెయిట్ చేశారంటే ఓకే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటుతున్నా ఫాం హౌస్ గడప దాటకపోవడంపై సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. అదిగో వస్తారు.. ఇదిగో వస్తారంటూ గులాబీ పార్టీకి చెందిన పత్రికల్లో కథనాలు రావడం మినహా ఆయన మాత్రం బయటకు తొంగి చూడటం లేదు. దీంతో పాటు అధికారంలో ఉన్నప్పుడు పెత్తనం చేసిన కుటుంబ సభ్యులే ఇప్పుడు కూడా పార్టీలో కీలకంగా మారడం కూడా కొన్ని సామాజికవర్గాల వారికి మింగుడు పడటం లేదు. ఇప్పటికైనా కేసీఆర్ తన వైఖరిని మార్చుకుని పార్టీలో కొంత మార్పులు తెచ్చి, తాను మారితే తప్ప గెలుపు గురించి ఆలోచించకూడదని ఆ పార్టీ నేతలు

# ఆ మూడు జిల్లాల్లే టాప్..
## తెలంగాణను పోషిస్తున్న ఆ మూడు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 4,తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే మంచి స్థానంలో ఉన్నాయి. రాష్ట్రంలో తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఆర్థిక ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవి సాధారణంగా పెద్ద నగరాలు లేదా ఔద్యోగిక కేంద్రాలుగా ఉంటాయి.దేశ అభివృద్ధి స్థూల జాతీయ ఉత్పత్తి(జీడీపీ)పై ఆధారపడి ఉంటుంది. జీడీపీ పెరిగితే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ఏటా దేశంలో జీడీపీపై కేంద్రం నివేదిక విడుదల చేస్తుంది. రాష్ట్రాలు, జిల్లాల వారీగానూ కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక ఇస్తుంది. 2022?23 కు సంబంధించిన నివేదికను తాజాగా విడుదల చేసింది. ఇందులో తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే మంచి స్థానంలో ఉన్నాయి. రాష్ట్రంలో తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఆర్థిక ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవి సాధారణంగా పెద్ద నగరాలు లేదా ఔద్యోగిక కేంద్రాలుగా ఉంటాయి.

రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌ను చుట్టుముట్టి ఉండి, ఐటీ కారిడార్‌లు (గచ్చిబౌలి, మాదాపూర్), పారిశ్రామిక ప్రాంతాలు (షామీర్‌పేట్), మరియు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలతో ఆర్థికంగా బలంగా ఉంది. ఇది ఎఈఈ?కలో రెండో స్థానంలో ఉండే అవకాశం ఉంది. జిల్లా జీడీడీపీ రూ.2.85 లక్షల కోట్లుగా ఉంది. రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది.

హైదరాబాద్ జిల్లా

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని మాత్రమే కాకుండా ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా కూడా ఉంది. ఇక్కడ ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, మరియు సేవా రంగాలు రాష్ట్ర ఊాఆఖలో దాదాపు 54% వాటాను కలిగి ఉన్నాయి. ఈ జిల్లా ఆర్థిక ఉత్పత్తిలో ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉంటుంది. హైదాబాద్ జీడీడీపీ రూ.2.30 లక్షల కోట్లుగాఉంది.రాష్ట్రంలోరెండోస్థానంలో నిలిచింది.

మెడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా

ఈ జిల్లా హైదరాబాద్ మహానగర సమీపంలో ఉండి, ఐటీ, తయారీ రంగాలు, మరియు వాణిజ్య కార్యకలాపాలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఉప్పల్, కుషాయిగూడ వంటి ప్రాంతాలు దీని ఆర్థిక వద్ధికి దోహదం చేస్తున్నాయి, దీనిని మూడో స్థానంలో నిలిపే అవకాశం ఉంది. జీడీడీపీ రూ.88,940గా ఉంది.

మిగతా జిల్లాలు ఇలా..

తెలంగాణలోని 'సోషియో?ఎకనామిక్ ఔట్‌లుక్ 2024' నివేదిక మరియు ఇతర విశ్వసనీయ వనరుల నుంచి?తీసుకున్న డేటా ఆధారంగా ర్యాంకులు

సంగారెడ్డి జిల్లా

జీడీడీపీ: రూ. 35,717 కోట్లు

కారణం: పారిశ్రామిక అభివృద్ధి మరియు హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం.

నల్గొండ జిల్లా

జీడీడీపీ: రూ. 27,304 కోట్లు

కారణం: వ్యవసాయం మరియు చిన్న తరహా పరిశ్రమలు.

ఈ జాబితాలో టాప్ 5 జిల్లాలు మాత్రమే పేర్కొనబడ్డాయి, ఎందుకంటే ఈ జిల్లాలు ఆర్థికంగా రాష్ట్రంలో ప్రముఖంగా ఉన్నాయి. మిగిలిన జిల్లాల ఎఈఈ?క గణనీయంగా తక్కువగా ఉంటుంది,

# మెదక్ జిల్లాల్లో మృత్యువాత పడుతున్న కోళ్లు

**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 4, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రజలను కొద్దిరోజులుగా బర్డ్ ఫ్లూ వణికిస్తుంది. బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాప్తి చెందడంతో చికెన్ తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. చికెన్ ముక్కలేనిదే ముద్దదిగని వారుసైతం నెల రోజులుగా చికెన్ కు దూరమయ్యారు. అయితే, గత వారం రోజులుగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తగ్గుముఖం పట్టడంతో చికెన్ దుకాణాల వద్ద మాంసాహారుల క్యూ పెరుగుతోంది. ఫలితంగా ఇన్నాళ్లు తగ్గిన చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అయితే, తాజాగా.. 8వేల కోళ్లు మృత్యువాత పడటం కలకలం సృష్టిస్తోంది.రాష్ట్రంలోని సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడటమే ఇందుకు కారణం. ఈ రెండు జిల్లాల్లో ఏకంగా ఎనిమిది వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బొమ్మారెడ్డిగూడెం సమీపంలోని ఓ పౌల్ట్రీఫాంలో మూడు రోజుల వ్యవధిలో ఏడు వేల కోళ్లు మరణించాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ లోని ఓ కోళ్ల ఫారంలో మూడు రోజుల్లో వెయ్యికి పైగా కోళ్లు వింత వ్యాధితో చనిపోయాయి. దీంతో బర్డ్ ఫ్లూ వల్లే ఈ కోళ్లు చనిపోయాయన్న చర్చ జోరుగాసాగుతుంది. దీంతో స్థానిక ప్రజలు వణికిపోతున్నారు.కోళ్లు మృత్యువాత పడిన ఫారంను జిల్లా పశువైద్య అధికారులు సందర్శించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి.. కొన్నింటిని పరీక్షల నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అయితే, కోళ్ల మృతికి స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. అంతేకాక.. మెదక్ జిల్లాలో మరో రెండు పౌల్ట్రీఫాంలలో వందల కోళ్లు మరణించడం గమనార్హం. మొత్తానికి బర్డ్ ఫ్లూ ప్రభావం తగ్గిపోయిందని చికెన్ షాపుల వద్దకు క్యూకట్టిన మాంసాహారాలకు మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వేల కోళ్లు మృత్యువాత పడటం ఆందోళనకు

# గ్యాస్ సిలిండర్ పేలి
## ఒకరికి తీవ్ర గాయాలు

వనపర్తి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాగ్ అమీర్ లోని జయ భవాని గోల్డెన్ ఇన్ఫోసిస్టమ్ ఎలక్ట్రికల్ అండ్ గ్యాస్ సర్వీసెస్లో గ్యాస్ సిలిండర్ పేలి దానిలో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. డొమెస్టిక్ సిలిండర్ నుండి చిన్న చిన్న వాటిలో అక్రమంగా గ్యాస్ రీఫిలింగ్ చేస్తుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో గ్యాస్ సిలిండర్ పేలుడు సంభవించింది దీనితో చుట్టుపక్కల ఉండేవారు భయభ్రాంతులకు గురయ్యారు. పేలుడిదాటికి షాపు మొత్తం శిథిలమైపోయింది. ప్రస్తుతం జతగాత్రుడికి ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు ఘటన పైన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నివాసాల వద్ద ఇటువంటి ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం మార్పు తప్పదా...

## వరుస కామెంట్స్ పై అనుమానాలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 4,** తెలంగాణలో రోజురోజుకు రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఏ నేత ఏ బాంబు పేలుస్తాడో.. మంటలు రేపే మాటలు ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి. రాజకీయ పార్టీల్లో చోటుచేసుకునే పరిణామాలు కూడా ఊహించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో.. త్వరలోనే తెలంగాణ సీఎం మార్పు ఉంటుందని.. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్తగా నియామకమైన ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ వచ్చింది అదే పని మీద అంటూ బాంబు పేల్చారు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన ఏలేటి.. సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో అతి త్వరలోనే ముఖ్యమంత్రి మార్పు ఉంటుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మిషన్ ఛేంజ్ టాస్క్ మీదనే మీనాక్షి నటరాజన్ తెలంగాణకు ఏఐసీసీ ఇంఛార్జిగా వచ్చారంటూ కీలక కామెంట్ చేశారు. డిసెంబర్‌లోపే ముఖ్యమంత్రిని మార్చేందుకు మీనాక్షి రంగం సిద్ధం చేస్తున్నారని సంచలన ఆరోపణ చేశారు. మీనాక్షి నటరాజన్ ను తీసుకురావడం వెనుక ఉత్తమ్ కే కీలక పాత్ర అని అన్నారు. రేవంత్ కి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం వెనుక ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారనే చర్చ జరుగుతోందని మీడియాతో అన్నారు ఏలేటి.గతంలో తాను కాంగ్రెస్ లో పని చేశానని ఏలేటి గుర్తు చేశారు. ఢిల్లీలో తనకున్న సోర్స్, కాంగ్రెస్ ఇంటర్నల్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు తానీ వ్యాఖ్యలు చేశానన్నారు. డిసెంబర్ లో తెలంగాణ సీఎం మార్పు ఖాయమన్నారు. మీనాక్షి నటరాజన్ కు అదే టాస్క్ అప్పగించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఆమె వచ్చింది అదే పనిపై అన్నారు.ఇప్పటికే సీఎం కుర్చీ మీద భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నేశారంటూ ఆరోపించారు. వనపర్తిలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా 20 ఏళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానంటూ చెప్పారని ఏలేటి గుర్తు చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదమే ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి చాలా ముఖ్యమంటూ ఎద్దేవా చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పిందని ఏలేటి విమర్శించారు. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని మండిపడ్డారు. ఒక్క మంత్రి కూడా సీఎంను లెక్కచేయడం లేదని ఎద్దేవా చేశారు. మంత్రుల పనితీరులోనూ చాలా మార్పులు వచ్చాయన్నారు. ఎవరికీ శాఖల మీద అవగాహన లేదని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు.. ఇలా అనేక పథకాలను గంగలో కలిపేశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని గద్దె దింపేందుకే కింద నెగిటివ్ అయ్యేలా మంత్రులు ప్రవర్తిస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌లో ఏం జరిగేది ఎవరికీ తెలియదంటూ ఏలేటి కీలక వ్యాఖ్యలు చేశారు.ఇదిలా ఉంటే.. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతలు చేపట్టినప్పటిన క్షణం నుంచే.. ఆమె తనదైన స్టైల్‌లో ముందుకెళ్తున్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మీనాక్షీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారరు.

ఇప్పటికే.. విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన మీనాక్షి.. కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నట్టు టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే.. ప్రతిపక్ష నేతలు మీనాక్షి రాక గురించి తమదైన శైలిలో విమర్శలు, ఆరోపణలతో పాటు జోష్యాలు కూడా

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 4,** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై.. చాలామంది మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అమాత్య పదవి కోసం ఇప్పుడు వాళ్లంతా సరికొత్త వ్యూహాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా.. వీటిని దక్కించుకోవడం కోసం నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. నేరుగా మంత్రి పదవి కావాలని అడుగుతూనే.. ప్లాన్ ఃలో భాగంగా మరో ఎత్తుగడ వేస్తున్నారు. దీనిపై పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇంతకీ మంత్రి పదవి రేసులో ఉన్న నేతలు ఎవరు.. వాళ్లు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి..తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి.. ఏడాదిన్నర కావొస్తోంది. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మంత్రివర్గం లేకుండానే.. ప్రభుత్వం రన్ అవుతోంది. ఖాళీగా ఉన్న బెర్తులను భర్తీ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. దీంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల కోసం.. భారీ పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి కొంతమంది నేతలు? అధిష్టాన పెద్దల ముందు తమ మనసులో కోరిక బయట పెట్టుకున్నారు. ఇదంతా ఒక వైపు చేస్తూనే.. మరోవైపు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇదే ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.. మంత్రి పదవిపై కన్నేశారు. ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే ఇప్పుడు ప్లాన్ ః ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేయొద్దనే నినాదం అందుకున్నారు. రాష్ట్ర జనాభాలో 42శాతం జనాభా.. ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉందని.. దీంతో తనకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సమీకరణాలు అడ్డుగా మారితే.. తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమంటున్నారు.తన నియోజకవర్గం నుంచి పార్టీ ఎవరిని సూచిస్తే వారిని గెలిపిస్తానని.. వారికైనా మంత్రి పదవి కట్టబెట్టాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కూడా ఇదే వరుసలో ఉన్నారు. జిల్లాలో పార్టీ కోసం పడిన కష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలని.. తనకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోతే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పార్టీ సీనియర్లు, సన్నిహితుల దగ్గర చెప్తున్నారట.ఇక మంత్రి పదవుల విషయంలో.. గతంలో తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ పట్టుబడుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పార్టీ అగ్రనేతలను కలిసి.. తమకిచ్చిన హామీలను గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఛాన్స్ ఉంటుందని.. లోక్‌సభ ఎన్నికల సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌కు పార్టీ పెద్దలు హామీ ఇచ్చారట.ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ.. పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజగోపాల్. ఇక బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. దాన్ని నిలబెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా పార్టీపై ప్రెషర్ పెంచినట్లు తెలుస్తోంది. ఇక అటు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కూడా.. రాహుల్ కోటరి నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నారట.ఇక అటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కూడా.. యాదవ సామాజికవర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉమ్మడి ఏపీలో యాదవ సామాజికవర్గానికి ఖచ్చితంగా అవకాశం ఉండేదని.. ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని పట్టినపట్టు వీడడం లేదని టాక్. ఇక ఈ మధ్య సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నురు కాపు సామాజికవర్గ నేతల సమావేశం జరిగింది. మున్నూరుకాపు ఈక్వేషన్‌లో భాగంగా.. మంత్రి పదవి కోసం ఆది శ్రీనివాస్ కూడా ఒత్తిడి పెంచుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓవరాల్‌గా అగ్రనేతలను కలవడం, విన్నపాలు వినిపించుకోవడంతో పాటు.. పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చేలా ప్లాన్ బీతో నేతలు సరికొత్త వ్యూహాల అమలు చేస్తున్నారు. మరి ఇది వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి

# గులాబీ భజనలో తీన్మార్ టీమ్

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 4, అధికారంతమున చూడాలి అయ్య వారి చిత్రాలు.. ఈ సామెత కేవలం రాజకీయ నాయకులకే కాదు.. మీడియా అధిపతులకు.. యూట్యూబర్లకు కూడా ఇది వర్తిస్తుంది.. అందువల్లే నయా కాలంలో ప్రజలు ఎవరినీ నమ్మని పరిస్థితి నెలకొంది. మీడియాధిపతులు చెబుతున్న నీతులను.. ప్రసారం చేస్తున్న వార్తలను ఎవరూ విశ్వసించని దుస్థితి ఏర్పడింది.తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మొదట్లో వి6 ఛానల్ లో పనిచేసేవారు. ఆ తర్వాత క్యూ న్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశారు. ప్రశ్నించే గొంతుకగా తనను తాను అభివర్ణించుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంపై ఏకంగా యుద్ధమే ప్రకటించారు. ఒక సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. నాడు భారత రాష్ట్ర సమితి తీన్మార్ మల్లన్న పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి తీసుకొచ్చింది. పలుమార్లు కేసులు పెట్టింది. జైళ్లకు కూడా పంపించింది. ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న ను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బయటికి తీసుకొచ్చారు. అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేర్పించారు. ఆ తర్వాత కొంతకాలానికే తీన్మార్ మల్లన్న బిజెపి నుంచి బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ లో చేరారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా ద్వారా ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేశారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేసి గెలిచారు.కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన మల్లన్న.. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. దీనికి తీన్మార్ మల్లన్న సమాధానం చెప్పకపోవడంతో వేచి చూసిన పార్టీ అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత తీన్మార్ మల్లన్న తన క్యూన్యూస్ ద్వారా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మొదలుపెట్టారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని ఎండగట్టడం ప్రారంభించారు. ఇదే క్రమంలో భారత రాష్ట్ర సమితి కీలక నాయకులు కవిత, హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడిన మాటలకు ప్రయారిటీ ఇవ్వడం మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో రకరకాలుగా చర్చలు జరుగుతున్నాయి. క్యూ న్యూస్ లో వస్తున్న వీడియోలను భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేయడం సరికొత్త చర్చకు కారణమవుతోంది. ఈ లెక్కన తీన్మార్ మల్లన్న భారత రాష్ట్ర సమితిలో చేరుతారని కొంతమంది కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారు. మొదట్లో బిజెపి.. తర్వాత కాంగ్రెస్.. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి.. అతి తక్కువ కాలంలోనే ఎక్కువ పార్టీలు మారిన నాయకుడిగా తీన్మార్ మల్లన్న నిలిచిపోతారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితికి భజన చేయడానికి తీన్మార్ మల్లన్న కంకణం పట్టుకున్నారని.. ఇకపై అదే పని చేస్తారని వారు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పై విమర్శలు గుప్పిస్తున్నారు.

## పరీక్షల్లో ఫెయిల్ అవుతుందనిఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**మంచిర్యాల ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామానికి చెందిన హాసిని (18) చెన్నూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివేది, చదువు ఇష్టం లేక ఇంటికి రావడంతో విద్యార్థిని తండ్రి ఆమెను బలవంతంగా మంచిర్యాలలోని ప్రైవేట్ కళాశాలలో చేర్పించాడు. అయితే ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుండడంతో, ఫెయిల్ అవుతానని భయపడ్డ విద్యార్థిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

# కిషన్ వర్సెస్ రేవంత్ ఎక్కడ చెడింది....



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 4,** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఒకవైపు ప్రతిపక్షాలను ఎదర్కొంటూ.. ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టారు. ఏడాది పాలనలో పెద్దగా పొరపాట్లు ఏమీ లేకపోయినా.. సడెన్‌గా ఇప్పుడు కేంద్ర మంత్రిని టార్గెట్ చేయడం తెలంగాణలో హాట్ టాపిక్ అయింది. ఈ విమర్శలు ప్రధానంగా తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధులు, మరియు కేంద్ర?రాష్ట్ర సంబంధాల చుట్టూ తిరుగుతున్నాయి. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో కిషన్ రెడ్డిని తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా చిత్రీకరిస్తూ, రాజకీయంగా బీజేపీని రక్షణాత్మకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి తరచూ కిషన్ రెడ్డిని హైదరాబాద్ మెట్రో ఫేజ్?2, రీజనల్ రింగ్ రోడ్ మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు, అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. 2025 ఫిబ్రవరి 24న ఒక సభలో, 'నా మీద కోపంతో హైదరాబాను, తెలంగాణను అభివృద్ధి చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు. బీజేపీ ఎంపీలు నాతో చెప్పారు నిధులు, పథకాలు తెలంగాణకు ఇవ్వొద్దని కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నాడని' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల ద్వారా కిషన్ రెడ్డిని వ్యక్తిగత దురుద్దేశంతో పనిచేస్తున్నట్లు చిత్రీకరించారు.రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, కిషన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రహస్య ఒప్పందం కలిగి ఉన్నారని ఆరోపించడం. ఫిబ్రవరి 28, 2025న ఒక పత్రికా సమావేశంలో, 'కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులను కేసీఆర్(ఐఅఖీ)ను సంతోషపెట్టడానికి అడ్డుకుంటున్నారు. ఆరు సంవత్సరాల కేంద్ర మంత్రిగా ఒక్క ప్రాజెక్టును కూడా కేబినెట్‌లో తేలేలా చేయలేదు' అని విమర్శించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కిషన్ రెడ్డి మరియు బీజేపీపై ప్రజల్లో అనుమానాలు సష్టించే ప్రయత్నం చేశారు.మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో కిషన్ రెడ్డి ద్వంద్వ వైఖరిని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 'సబర్మతి, గంగా నదుల పునరుద్ధరణకు బీజేపీ నిధులు ఇస్తుంది, కానీ మూసీ ప్రాజెక్టుకు వస్తే కిషన్ రెడ్డి విషం చిమ్ముతున్నారు. ఇది రెండు మనసుల వైఖరి కాదా?' అని ప్రశ్నించారు. ఈ విమర్శ ద్వారా కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రిగా విఫలమైనట్లు పదేపదే ఆరోపించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన రాసిన లేఖలో, 'తెలంగాణ కోసం రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టులకు నిధులు తెచ్చే బాధ్యత కిషన్ రెడ్డిది. కానీ ఆయన తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విమర్శలు చేస్తున్నారు' అని పేర్కొన్నారు. గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి వంటి నాయకులు కేంద్ర మంత్రులుగా తెలంగాణకు ఎంతో చేశారని, కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ఈ విమర్శల ద్వారా కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం వెనుక రాజకీయ లక్ష్యం కనిపిస్తుంది. బీజేపీని తెలంగాణలో బలహీనపరచడం, కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయడం, మరియు ప్రతిపక్షాలైన ఃఖీ, బీజేపీల మధ్య సంబంధం ఉన్నట్లు నరేటివ్ సష్టించడం దీని ఉద్దేశంగా కనిపిస్తోంది. ఉదాహరణకు, 'కిషన్ రెడ్డి ఇదేనా నీ నీతి? నిధులు తీసుకరాని దద్దమ్మ? నీకు ఓట్లు అడిగే అర్హత ఎక్కడిది?' అని రేవంత్ వ్యాఖ్యానించడం ద్వారా కిషన్ రెడ్డిని ప్రజల ముందు బాధ్యతారహితంగా చిత్రీకరించారు.ఈ విమర్శలకు కిషన్ రెడ్డి కూడా తీవ్రంగా స్పందిస్తూ, రేవంత్ ఆరోపణలను తిరస్కరించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన మాట్లాడుతూ, 'రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దష్టి మళ్లించడానికి నన్ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కేంద్రం పాలసీల ప్రకారం పనిచేస్తుంది, రేవంత్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు' అని ఎదురుదాడి చేశారు. ఖఖఖప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు మంజూరైనట్లు, రాష్ట్రం సహకరించడం లేదని కూడా ఆరోపించారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం రాజకీయ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. ఈ విమర్శలు తెలంగాణ అభివద్ధి చుట్టూ కేంద్రీకతమై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దాడులు, రాజకీయ ఆరోపణలతో కూడి ఉన్నాయి. ఈ రాజకీయ ఘర్షణ రాష్ట్రంలో కాంగ్రెస్?బీజేపీ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది. మీకు ఈ విషయంలో ఏదైనా నిర్దిష్ట సంఘటన గురించి తెలుసుకోవాలనుకుంటే, దయచేసి చెప్పండి, మరింత వివరంగా సమాధానం ఇవ్వగలను!

# రివర్స్ గేర్ లో ఆర్మూర్ కార్

**నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 4, ఆ జిల్లా బీఆర్ఎస్‌కి కంచుకోట. కానీ ఇప్పుడు ఆ జిల్లాలో పార్టీ క్యాడర్‌కి ధైర్యం చెప్పే బాస్ కరువయ్యాడట. గత 10 ఏళ్లలో 8 నుంచి 9 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న గులాబీ పార్టీ పరిస్థితి అక్కడ అంత దయనీయంగా ఎందుకు తయారైంది? ఆ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎందుకు ముఖం చాటేస్తున్నారు?. పార్టీ అధినేత ఆదేశాలను సైతం ఎందుకు పట్టించుకోవడం లేదునిజామాబాద్ జిల్లాలో తాజా మాజీ ఎమ్మెల్యేల తీరు పై.. గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉంటే.. నేతలు నియోజకవర్గానికి ముఖం చాటేస్తుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదంట. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిస్తే జిల్లాలో సగానికి పైగా నియోజకవర్గాల్లో అసలు ఉలుకు పలుకే ఉండటం లేదంట. బాల్కొండ లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడపాదడపా నియోజకవర్గంలో పర్యటిస్తూ క్యాడర్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.కామారెడ్డిలో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అయినట్లే అంటున్నారట. బాన్సువాలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీలో చేరి కారు టైర్లను పంచర్ చేశారు. దాంతో అక్కడ గులాబీ పార్టీకి లీడర్ లేకుండా పోయాడు. ఆర్మూర్‌లో మొక్కుబడిగా కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారంట. బోధన్‌లో మాజీ ఎమ్మెల్యే షకీల్ అయితే ఓడినప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ముఖం చూడలేదు. షకీల్ దుబాయ్‌కి పరిమితం అవ్వడంతో ఆయన భార్య భార్య అయేషా ఫాతిమా ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా కొత్త అయిన ఆమె క్యాడర్‌ని కపడుకోలేక పోతున్నారు.ఇక నిజామాబాద్ అర్బన్, రూరల్, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గ నేతలు కేటీఆర్ ఆదేశాలను కూడా లైట్ తీసుకున్నారట. ముందుండి నడిపించే నాయకుడు లేక పోవడంతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను కూడా నిర్వహించే దిక్కు లేకుండా పోయిందంట. జామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ దాదాపుగా ఖాళీ అయ్యిందట. మొన్నటి వరకు మేయర్‌గా బీఆర్ఎస్ నాయకుడు కొనసాగినప్పుడు అంతో ఇంతో హడావుడి కనిపించేది. అయితే కౌన్సిల్ కాలం చెల్లి మేయర్ పదవీ కాలం అయిపోవడంతో అర్బన్‌లో పార్టీకి లీడర్ లేకుండా పోయాడంట. మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్‌గుప్తా పార్టీని వీడే వారిని బుజ్జగించే ప్రయత్నం కూడా చేయడం లేదంట.నిజామాబాద్ రూరల్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి అనంతరం. నియోజకవర్గం లోనే ఉన్నప్పటికీ.. ఆయన యాక్టివ్‌గా లేకపోవడంతో గులాబీ క్యాడర్ మొత్తం హస్తం గూటికి క్యూ కట్టారట. అధిష్టానం ఇప్పుడు రూరల్ నుంచి కాకుండా గతంలో బాన్సువాడ ఎమ్మెల్యే గా అనుభవం ఉన్న బాజిరెడ్డిని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ చేయాలని చెపుతున్నా.. ఆయన సుముఖంగా లేరన్న ప్రచారం జరుగు తోంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ క్యాడర్ని ఉత్సాప ాపరచడానికి జిల్లాలో పర్యటిస్తున్నా.. నేతలు, వారి సహకారం కరువవ్వడంతో పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు తయారైందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.. ఓవరాల్‌గా చూస్తే జిల్లాలో కారు .. రివర్స్ గేర్లో .. ఫుల్ స్పీడ్‌తో.. పరుగులు పెడుతున్నట్లు కనిపిస్తోందిప్పుడు.

# ఇసుక రవాణాను అడ్డుకుంటున్నారు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** నిర్మాణ రంగంలో ఉపయోగపడే ఇసుకను నిర్మాణదారులకు సరఫరా చేస్తుంటే తమ వ్యాపారం పట్ల పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇసుక వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నాడు కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇసుక వ్యాపారం చేస్తున్నామని, ఇప్పుడు పోలీసులు తాము ఇసుక సరఫరా చేస్తున్న వాహనాలను సీజ్ చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఇదేమిటి అనే ప్రశ్నిస్తే పైనుండి ఆదేశాలు ఉన్నాయని సమాధానం ఇస్తున్నారని వాపోయారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇసుక సరఫరా కోసం డీడీ చెల్లించి పెద్ద లారీలల్లో తెచ్చిన ఇసుకను దంపు చేసి లారీ వెళ్లలేని కాలనీలు, ఇండ్ల నిర్మాణాల వద్దకు ఆటోలలలో, టిప్పర్లలో ఇసుకను సరఫరా చేస్తుంటే ఇప్పుడు వాటిని కూడా ఎమ్మార్వో, పోలీసులు సీజ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు.

## మూడు వాహనాలు ఢీ..బోల్తా..

వనపర్తి కొత్తకోట మండలం నాటవెల్లి వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి కర్నూ లు వైపునకు వెళ్తున్న కంటైనర్,డీసీఎం, లారీ ఒకదాని వెనుక మరొకటి ఢీ కొని బోల్తా పడ్డాయి.దీనితో హైదరాబాద్ నుంచి కర్నూలు వెళ్లి రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.పోలీసులు, హైవే నిర్వహణ సిబ్బంది అక్కడకు చేరుకొని వాహనాలను తొలగించి క్రమబద్ధీకరించారు .ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు.

# విద్యార్థుల బొట్టు తొలగించిన ప్రిన్సిపాల్ తల్లిదండ్రుల ఆందోళన

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి:** పెద్దఅంబర్ పే కండోర్ షైన్ స్కూల్ ప్రిన్సిపల్ అత్యుత్సాహంగా ప్రవర్తించి బొట్టు పెట్టుకుని వచ్చిన విద్యార్థులను చితకబాదారు,స్కూల్ లో ప్రెయర్ చేసే సమయం లో లైన్ లో ఉన్న విద్యార్థుల వద్దకి వెళ్లి బొట్టు ఎందుకు పెట్టుకున్నావ్ అంటూ బలవంతంగా వాష్ రూంలోకి తీసుకెళ్లి బొట్టు తీయించాడు ప్రిన్సిపాల్ లక్ష్మయ్య ,దీనిపై సదరు విద్యార్థి సెల్ఫీ వీడియో తీసుకుని మనోవేదనకు గురవడం తో తల్లితండ్రులు హిందూ సంఘాలు స్కూల్ వద్దకి చేరుకుని ప్రిన్సిపల్ తీరుపై స్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకి దిగారు,దీనితో

ఈ రోజు ప్రిన్సిపాల్ రాలేదని తప్పించుకునే ప్రయత్నం చేశారు స్కూల్ సిబ్బంది,సుమారు 10 మంది విద్యార్థులకి ప్రిన్సిపాల్ ఇలా వాష్ రూమ్ లోకి తీసుకుని వెళ్లి బొట్టు తెపించడం జరిగిందని తల్లితండ్రులు తెలిపారు,స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మయ్య పై చర్యలు తీసుకుని మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని సనాతన ధర్మానికి విరుద్ధంగా నడుస్తున్న స్కూల్ మూసేసే వరకు ఊరుకునే ప్రసక్తి లేదని హిందూ సంఘాలు హెచ్చరించాయి...

# కరుడుగట్టిన నేరస్థుడు అరెస్టు అతడి అనుచరుడు కుడా?

నర్సీపట్నం నర్సీపట్నం పోలీసులు పాత నేరస్తుడు రౌతు మల్లేష్, అతడి అనుచరుడు గెడ్డం రామ్ నవీన్ లను అరెస్టు చేసారు. నిందితులనుంచి 22 కేజీలు గంజాయి 138 గ్రాముల బంగారం 20తులాల వెండి 45 వేల రూపాయలు నగదు ఒక స్కూటీ కత్తులు రాడ్డులతో పాటు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

నర్సీపట్నం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా విశాఖ జిల్లా గాజువాకకు చెందిన పాత నేరస్థుడు రౌతు మల్లేష్, నర్సీపట్నంకు చెందిన గెడ్డం రామ్ నవీన్ ఇద్దరూ ఏజెన్సీ నుంచి గంజాయిని కొనుగోలు చేసుకుని స్కూటీ మీద నర్సీపట్నం వస్తుండగా వాహనాల తనిఖీలో భాగంగా వారిని తనిఖీ చేయగా వారు వద్ద 22 కేజీల గంజాయితో పాటు బంగారం కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రౌతు మల్లేష్ మీద గాజువాక పోలీస్ స్టేషన్లో షీట్ ఒపెన్ చేశారని, ఇతను వివిధ జిల్లాలలో దొంగతనాలు చేస్తూ పొట్టుబడి వందలకు పైగా కేసుల్లో ఉన్నాడని 66 కేసులు విచారణలో ఉన్నాయని చాలా కేసుల్లో జైలు జీవితం కూడా గడిపాడని తెలిపారు. ఇతను క్రూరత్వం కలిగిన మనిషిని పోలీసు వారు అరెస్టు చేయడానికి వెళితే వారిపై కూడా దాడి చేస్తాడని తనంతట తాను చచ్చిపోతానని బెదిరిస్తూ ఉంటాడని ఇటీవల నర్సీపట్నం ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దోషం చేసిన ఘటనలోనూ అంబులెన్స్ ఆటోలను కూడా ధ్వంసం చేసిన ఘటనలోనూ రౌతు మల్లేష్ ముద్దాయని ఆ ఘటనలో నర్సీపట్నం పోలీసులు మీద కూడా దాడి చేశాడని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. రౌతు మల్లేష్ తో పాటు అతని అనుచరుడు నవీన్ పై గతంలో దొంగతనాలతో పాటు గంజాయి కేసులు కూడా నమోదయ్యాయని ఆయన తెలిపారు...

రౌతు మల్లేష్ ఇద్దరు కుమారులు కూడా నేర ప్రవృత్తి కలవారని వీరు కూడా పలు హత్యయత్నం కేసుల్లో ముద్దాయిలుగా ఉండి ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. రౌతు మల్లేష్, అతని అనుచరుడు నగేష్ ను అరెస్ట్ చేసిన ఘటనలో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి డిఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందజేశారు.

# అభివృద్ధి పనులకు అవినీతి అంటగట్టి బదనాం

**- గోదావరి...మానేరు నీళ్లను ఆపాలనే ఏనాడు ఆలోచన చేయలే**

**- ఓట్ల కోసం కాకుండా ప్రజానీకం కోసమే పని చేసినం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథనిముందు తరాల భవిష్యత్ కోసం ఆలోచన చేసిన తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెస్సోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను సందర్శించి చెక్‌డ్యాంలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ చెక్‌డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో చెక్‌డ్యాం నిర్మిస్తే దానిపై మంథని ఎమ్మెల్యే రాద్ధాంతం చేశారన్నారు. చెక్ డ్యాంలు వేస్తు అని అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అడవిసోమన్‌పల్లిలో చెక్ డ్యాం కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ల ప్రయోజనాలకే నిర్మించారని, సైంటిఫిక్‌గా నిర్మించలేదని రకరకాలుగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈనాడు అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంతో భూగర్భజలాలు పెరిగాయని, మత్స్యసంపదతో అనేక కుటుంబాలు ఉపాది పొందుతున్నాయని ఆయన తెలిపారు. అడవిసోమన్‌పల్లితో పాటు ఇతర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఇక్కడ చేపలు పట్టుకుని జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. గోదావరి, మానేరు నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలుస్తున్నా కనీసం కాలు అడ్డం పెట్టి ఆపాలని, సాగు, తాగునీరు అందించాలని చూడలేదన్నారు. ఈనాడు చెక్‌డ్యాంతో ఎంతో మంది ఉపాధి పొందుతుండగా భూగర్జజలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందన్నారు.ప్రయోజనాలపై మంత్రి ఏమని సమాధానం చెప్తాడని ఆయన ప్రశ్నించారు. దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ మనల్ని చీకట్లోనే ఉంచాలని చూసిందే తప్ప ఏనాడు వెలుగులు అందించాలనే ఆలోచన చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టలు నిర్మిస్తామని, ఇంకా అనేక పనులు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని అన్నారు. అడవిసోమన్‌పల్లి అనాదిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తూ వస్తున్నా కేసీఆర్ నాయకత్వంలో ఓట్ల కోసం, కులాలు, పార్టీలు చూడకుండా ప్రజల కోసమే పని చేయాలని ఆలోచనతో ఇక్కడ చెక్‌డ్యాం నిర్మించామన్నారు. ఈ చెక్‌డ్యాం ద్వారా జరుగుతున్న ప్రయోజనాలను చూసైనా ఎమ్మెల్యేకు జ్ఞానోదయం కావాలని, ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ నియోజకవర్గంలో అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు వస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలుచేశారని, ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టును సైతం వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు.

# నేటి నుండే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**-ఐదు నిమిషాల ఆలస్యం వరకూ అనుమతి**

**-సీసీ కెమెరాల నిఘాలో జరగనున్న పరీక్షలు**

**-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**



మంథనిఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుండీ ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ,సంస్కృతం, ఉర్దూ పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యం ఐనా అనుమతించనున్నారు. మంథని లోని ప్రభుత్వ బాలికలు, బాలుర కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సీ సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల సమాచారాన్ని తెలిపే క్యు అర్ కోడ్ ను హాల్ టికెట్ల పై ముద్రించారు.విద్యార్థులు సమయానికి అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. బాలికల కళాశాలలో 197 మంది, బాలుర కళాశాలలో 190 మంది, మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల నుండి 110 మంది ఈ పరీక్షలకు హాజరు కానున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.



# గ్రామాల్లో నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలి

## -డివిజనల్ పంచాయతీ అధికారి మంథని సతీష్ కుమార్



మంథనిగ్రామాల్లో నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్ కుమార్ గ్రామ కార్యదర్శులకు ఆదేశించారు. మంగళవారం మంథని మండలం సిరిపురం గ్రామంలో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. జరిగినది. ఎస్ డబ్ల్యూ ఎం షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయాలన్నారు. ఇంటి పన్నులు వసూలు వంద శాతం పూర్తిచేసినందున పంచాయతీ కార్యదర్శి నరేష్ ను అభినందించారు. మొదటి ప్రాధాన్యతగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులను ఇంటికి వెళ్లి సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్లు అవగాహనా కలిపించేలా చేయాలనీ ఆదేశించారు. గండు రాజేందర్ అనే ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారునితో ఆయన స్వయంగా ఫోన్లో సంప్రదించి ఎల్ఆర్ఎస్ ప్రాముఖ్యతను వివరించారు,గ్రామ పంచాయతీ లో నిరంతర పరిశుద్ధ కార్యక్రమల నిర్వహణ, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని సూచించారు.తన ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినచో తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీగా ఆలపాటి రాజా గెలుపు సంబరాలు



పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గ, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల(గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించిన సందర్భంగా ఈ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యరపతినేని నిఖిల్ మరియు కూటమి నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు


## జిల్లా ఎస్పీరావుల గిరిధర్

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం.**



**వనపర్తి ప్రజాబలం ప్రతినిధి:మార్చి-4:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా ×నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, మార్చి 01 నుండి 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# మరో భారీ ఎన్కౌంటర్.. ముగ్గురు నక్సల్స్ మృతి



బీజూపూర్ ఛత్తీస్గఢ్లోని ధామ్తారి జిల్లాలో భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సల్స్ మృతిచెందగా.. మరికొందరికి గాయాలయ్యాయి. నక్సలైట్ శిబిరాన్ని డీఆర్జీ సైనికులు ధ్వంసం చేశారు.

ఖల్లారి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదగిరి అడవుల్లో ఎన్కౌంటర్ కొనసాగుతోంది. కొండ ప్రాంతంలో 25 నుంచి 30 మంది నక్సలైట్లు ఉన్నట్లు సమాచారంతో భద్రతా బలగాలు గాలింపులు చేపట్టాయి.

# ఇవాళ్టి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

## హాజరుకానున్న 9.96 లక్షల విద్యార్థులు..

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 4,** తెలంగాణలో మార్చి 5 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంటర్ బోర్డు కీలక సూచనలు చేసింది. ఇంటర్ పరీక్షల్లో ఒక్క నిమిషం నిబంధనను సడలించారు. ఈసారి కూడా 'ఒక్క నిమిషం ఆలస్యం' నిబంధన వర్తించదు. దీంతో పరీక్ష ప్రారంభమైన తర్వాత 5 నిమిషాల వరకు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. అంటే ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమైతే.. ఉదయం 9.05 గంటల వరకు మాత్రమే విద్యార్థులను అనుమతించనున్నారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సూచించారు. విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకుంటే ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష రాసుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులు ముందుగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్యలో ఓఎంఆర్ పత్రాన్ని విద్యార్థులు పూర్తి చేయాలని, ఎవరికి వారు తమకిచ్చిన పత్రంపై తమ వివరాలే ఉన్నాయా? లేవా? అని సరిచూసుకోవాలన్నారు.

పరీక్షలకు హాజరుకానున్న 9.96 లక్షల విద్యార్థులు..

ఈ సారి ఇంటర్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,96,971 విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో ఫస్టియర్ 4,88,448 మంది; సెకండియర్ 5,08,523 మంది విద్యార్థులు ఉన్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,532 ఎగ్జామ్ సెంటర్లను ఇంటర్ బోర్డు ఏర్పాటుచేసింది. ఇందులో 49 సెల్ఫ్ సెంటర్లు ఉన్నాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల్లో ఈసారి కూడా అమ్మాయిల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈసారి పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు కలుపుకొని అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. 4,99,443 మంది అమ్మాయిలు ఉన్నారు. అంటే 1,915 మంది అధికం. ఏకంగా 27 జిల్లాల్లో బాలికల సంఖ్య అధికంగా ఉండగా... కేవలం ఆరు అర్బన్ జిల్లాల్లో బాలురు అధికంగా ఉన్నారు.

ఈసారి హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దాన్ని స్కాన్ చేసి పరీక్షా కేంద్రం లొకేషన్ తెలుసుకోవచ్చు. ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి రావడం మంచిది.

ప్రశ్నపత్రంపై సీరియల్ నంబరు ముద్రించారు. దీంతో ఏ సంఖ్య పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో దీనిద్వారా తెలుసుకోవచ్చు. ప్రశ్నపత్రం ఒకవేళ బయటకు వచ్చినా.. అది ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదని వెంటనే తెలుసుకోవచ్చు.

ప్రశ్నపత్రంలో ఏమైనా పొరపాట్లు ఉంటే పరీక్ష ప్రారంభమైన తర్వాత సవరించుకోవాలని సమాచారం ఇస్తారు. ఇన్విజిలేటర్లు ఆ విషయాన్ని చెబుతారు. ఆ ప్రకారం విద్యార్థులు సరిచేసుకొని సమాధానాలు రాయాలి. గతేడాది వరకు పరీక్షకు సాధారణ(అనలాగ్) చేతిగడియారాలను అనుమతించేవారు. అయితే పరీక్షల సమయంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉంటుండటంతో ఏది అనలాగ్, ఏది స్మార్ట్‌వాచ్ అనేది గుర్తించే పరిస్థితి లేదు. అందుకే ఈసారి ఏ రకమైన చేతిగడియారాలనూ తీసుకెళ్లేందుకు అనుమతి లేదు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు..

పరీక్షల పర్యవేక్షణ కోసం బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రంలోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. ఒక్కో జిల్లాకు ఒక్కో స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం 75 మంది సిబ్బంది పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తుంటారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే బోర్డు కార్యాలయంలో ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నంబరు 9240205555 సంప్రదించవచ్చు.

# కార్మికులారా ఎవరికి భయపడాల్సిన అవసరం

**వకీల్ పల్లి కార్మికులతో ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్.**

**మనకు అండగా మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు**

**ఒక ఫోన్ కొడితే మీ ముందు వాలిపోత**

**లంచాలు ఇచ్చి ఆర్థికంగా నష్టపోకండి**




మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, కనీస వేతనాల మినిమం బోర్డు అడ్వైజర్ చైర్మన్ జనక్ ప్రసాద్ లు ఉన్నారని ఐ ఎన్ టి ఏ సి ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్జీ టు ఏరియాలోని వకీల్ పల్లి గని యందు కార్మికులను కలిసి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి తో కలిసి శంకర్ నాయక్ మాట్లాడుతూ కొంతమంది కార్మికుల అవసరాలను ఆసరాగా చేసుకొని డబ్బులు దండుకుని ప్రయత్నం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. కంపెనీ నిబంధనల ప్రకారం ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఓపెన్ కాస్ట్ లకు ట్రాన్స్ఫర్లను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎవరికి ఏ సమస్య తలెత్తిన నాకు ఒక ఫోన్ కొడితే నిమిషాలల్లో మీ ముందు వాలిపోతానని ఆయన కార్మికులకు భరోసనిచ్చాడు. సింగరేణి కార్మికులకు సొంతింటి కల కోసం, వడ్డీ లేని 30 లక్షల రుణం ఇప్పించుటకై మనకు ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి గా ఉన్నటువంటి మన మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, జనప్రసాద్ లు తీవ్రమైన కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఐఎన్టీయూసీ పక్షాన మీకు అండగా మేము ఉంటాం, మీరు కూడా మమ్మల్ని ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రెటరీ దశరథం గౌడ్ ,బ్రాంచ్ కమిటీ నాయకులు కొంగర రవీందర్, కుమ్మరి విజయ్, పిట్ కార్యదర్శి జగదీష్. మల్లికార్జున్, భూమయ్య, మెగావత్ సురేష్, శ్రావణ్, శ్రీధర్ ,శ్రీకాంత్, రాజ్ మహ్మద్ ,అరుణ్ సంతోష్ ,శ్రీను,శశి, దేవేందర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

## ఉత్తీర్ణత ఫలితాల్లో మొదటి స్థానంలో నిలవాలి



తాండూర్ మండల కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిచి జిల్లాలోని మన మండలాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని తాండూర్ మండల తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ,ఎంపీడీవో శ్రీనివాస్ ,మాదారం ఎస్సై సౌజన్యలు అన్నారు. మంగళవారం రోజున కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు .బుధ గురువారాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థినులు అందరూ అధైర్య పడకుండా పరీక్షలు రాసి తమ ప్రతిభను కనబరిచి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులనీదరూ పరీక్షలు బాగా రాసి బోధించిన ఉపాధ్యాయులనీదరికీ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలన్నారు. ప్రతి సంవత్సరం మన కస్తూర్బా పాఠశాలలో చదివిన విద్యార్థులనీదరూ అగ్రస్థానంలో నిలచి జిల్లాలోనే మన మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం జరిగిందని అలాగే ఈ సంవత్సరం ఫలితాల్లో కూడా విద్యార్థులందరూ శ్రద్ధగా పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణతలో మళ్లీ మన విద్యార్థులే మొదటి స్థానంలో నిలవాలని వారు కోరారు. అలాగే పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని వెనుకబడిన విద్యార్థుల పై దృష్టి సారించి వారి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రిన్సిపాల్ ను కోరడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లతోపాటు పెన్నులను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కవిత విద్యార్థులకు సందేశం ఇవ్వడానికి వచ్చిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.15 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

ముంబయి ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సూరత్‌కు చెందిన నలుగురు యువకులు ఇటీవల బ్యాంకాక్ వెళ్లారు. వారు మంగళవారం ముంబయికు తిరిగి రాగా వారి వద్ద భారీగా గంజాయి పట్టుబడింది. బ్యాంకాక్‌కు చెందిన ఓ డ్రగ్ పెడ్లర్ నలుగురిని థాయ్ లాండ్ చూపిస్తానని పిలిపించి తిరిగి వెళ్లే క్రమంలో వారి బ్యాగులలో డ్రగ్స్ పెట్టినట్లు సమాచారం. పట్టుబడిన గంజాయి విలువ రూ.15.85 కోట్లు ఉంటుందని తెలిపారు.

# త్వరలోనే నియోజకవర్గానికి

# మరో వెయ్యి కోట్ల అభివృద్ధి నిధులు

**శిఖండి రాజకీయాలు మానుకోవాలి**

**నెంబర్ 4 అని చెప్పుకున్న వ్యక్తిని నేల కేసి కొట్టిన నియోజకవర్గ ప్రజలు**

**కడుపులో కత్తెర్లు పెట్టుకున్న నాయకుల తీరు మారాలి**

**వనపర్తి ప్రజాబలం ప్రతినిధి:**నియోజకవర్గంలో 14 నెలల్లో 1000 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని, త్వరలోనే మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

ఈనెల 2వ తేదీ ఆదివారం రోజున వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మండల నాయకులకు, కళాకారులకు, మహిళలకు, యువకులకు, బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

ఎమ్మెల్యు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా ఉత్తమ సేవలందించిన మాజీ శాసనసభ్యులు గుమ్మడం జయరాములు యాదవ్, ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య గార్లకు సముచిత స్థానం కల్పించేందుకు వారి పేర్లను ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రిలకు పెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఇందుకు ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వ అనుమతులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వనపర్తి నియోజకవర్గంలో కొందరు నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

వారు నేరుగా ఏం చేయలేక ఇతరులను బలిచేస్తూ తెరచాటుగా రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. గతంలో రాష్ట్రంలోనే నెంబర్ 4 అని చెప్పుకునే నాయకులను వనపర్తి నియోజకవర్గ ప్రజలు నేలకేసి కొట్టారని అయినా బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు. గతంలో ఐటి టవర్ నిర్మాణానికి మంజూరీలు తీసుకొచ్చామని ప్రగల్భాల్ పలికిన నాయకులు అందుకు సంబంధించిన జీవోలను తీసుకురావడంలో ఎందుకు విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి తామేదో శ్రమించి అనుమతులు తీసుకొచ్చామని చెప్పే నాయకులు అటవీ శాఖ అనుమతులు లేకుండానే రింగ్రోడ్డు ఎలా పూర్తవుతుందన్న ఆలోచన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేవలం పేపర్ల మీద అభివృద్ధి చూపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదని ఆయన చెప్పారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కొత్త జీవోలతోనే పనులు ప్రారంభించామని పాత జీవోలపై పనులు ప్రారంభించేంత క్యారెక్టర్ మాకు లేదన్నారు. కేవలం 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి వనపర్తి నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించారని, కేవలం స్వార్థ రాజకీయాల కోసం స్వలబ్ధికోసం పనులు చేపట్టారే తప్ప పూర్తిస్థాయి అభివృద్ధి పై దృష్టి సారించలేదని ఆయన విమర్శించారు. గతంలో చేపట్టిన పనులకు జీవోలు తెచ్చారని చెప్పే నాయకులు ఒక విషయం మర్చిపోయారని వారి హయాంలో చేపట్టిన గత పనులైనటువంటి కల్వకుర్తి ఎత్తిపోతలకు బొక్కలు కొట్టి తామే సాధించామని చెప్పడం సిగ్గుచేటు కాదా.. అని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.

కొందరు నాయకులు కడుపులో కత్తెర్లు పెట్టుకుని నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారని అలాంటి రాజకీయాలు సరికావని ఇప్పటికైనా అభివృద్ధి పనుల పై దృష్టి సారించి ముందుకెళ్తే నియోజకవర్గం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆయన హితువు పలికారు.

గొల్లపల్లి కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే ప్రభుత్వ జూఅనుమతులను తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఒక్కో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం 20 లక్షలు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, గంధం శరవంద, రవి యాదవ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే లో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన మాజీమంత్రి

## కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్



కరీంనగర్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో ఈనెల రెండవ తేదీన శ్రీపదరావు మెమోరియల్ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలోని ఎస్. ఆర్. ప్రైమ్ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ మెడల్స్ సాధించారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల వారు సాధించిన పథకాలను విద్యార్థులకు అందజేసి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కరాటే లోని పలు విభాగాల్లో ఈ పథకాలను సాధించారు. సన్నిధి గోల్డ్ మెడల్,అన్యదక్ష రెడ్డి గోల్డ్ మెడల్,ఆర్యాహి సిల్వర్ మెడల్,ధనిక్షా సిల్వర్ మెడల్, మనస్విని సిల్వర్ మెడల్,ఉషశ్రీ బ్రాంజ్ మెడల్, రిషికేష్ బ్రాంజ్ మెడల్ లు సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్స్ట్రక్టర్ సురభి వేణుగోపాల్, ఎస్సార్ ప్రైమ్ జోనల్ ఇంచార్జ్ శశిధర్, పాఠశాల ప్రిన్సిపల్ రాజి రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ వరుణ్ రావు,పిఈటి వంశీ, తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ ను దేశ రెండో రాజధాని చేయాలి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ ను దేశ రెండో రాజధాని చేయాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్, ఎమ్మెల్సీ కోదండరాం, రిటైర్డ్ ఐఆర్ఎస్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్ అంబెద్కర్ మాట్లాడుతూ హైదారాబాద్ రెండో రాజధానిగా చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. మూడో ప్రపంచ యుద్ధంపై చర్చ జరుగుతుందని... పాకిస్థాన్, చైనా మనకు సరిహద్దు శత్రువులని ఢిల్లీకి సమీపంలో ఉన్నాయని అన్నారు. రాజధానిని ఢిల్లీ నుంచి సౌత్ ఇండియా కి మార్చాలని పేర్కొన్నారు. హైదరాబాద్ కి అన్ని సౌకర్యాలు ఉన్నాయని.. దేశానికి రెండో రాజధాని చేయాలని సూచించారు. చిన్న రాష్ట్రాలుగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు... డిలిమిటేషన్ వల్ల నష్టపోతామని భావిస్తున్నాయని వివరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఢిల్లిని రాజధాని ఉంచడం కష్టమైన పని అని... పాకిస్థాన్ కు దగ్గర్లో ఉండటం వల్ల ఇబ్బంది అవుతుందని తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పోరుబాట

యాచారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ఫార్మా సిటీ లో భూములు కోల్పోయిన రైతుల సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జాన్ వేస్లీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమని నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసిటి ని రద్దు చేశామని స్పష్టమైన ప్రకటన చెయ్యాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రైతుల సమస్యలను పరిస్కారం చెయ్యకపోతే ప్రభుత్వం పై సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని ప్రభుత్వని హెచ్చరించారు. రైతులు స్వచ్ఛందంగా తమ భూములు ఇచ్చినట్లయితే రైతుల భూములను తీసుకోని మార్కెట్ విలువ ప్రకారం డబ్బులు చెల్లించని ప్రభుత్వని కోరారు. × బలవంతపు భూసేకరణకు సిపిఎం పార్టీ వ్యతిరేకమన్నారు . × ఫార్మసిటీ ని రద్దు చేసి రైతులకు రుణమాపీ,రైతు భరోసా,రైతు భీమా వంటి పథకాలకు అమలు చెయ్యాలని ప్రభుత్వని కోరారు. జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ సాగుకు యోగ్యమైన పంట భూములను తీసుకోని మమ్మలిని బతకుండా చేస్తున్నారు. 4బిష్ర సిటీ పేరుతో మనలని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. లఘుచెర్ల భూములను తీసుకోని ఫార్మా సిటీ ని ఏర్పాటు చెయ్యాలని ప్రయత్నం చేస్తే సిపిఎం పార్టీ రైతులకు అండగా ఉండి ఫార్మసీటి ని రద్దు చేయించిన చరిత్ర సిపిఎం పార్టీ దక్కుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తెలిపారు.

## బ్యాంకు అధికారులు వేధింపులు

## రైతు ఆత్మహత్యాయత్నం

**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో రుణం కట్టాలని రైతుకు బ్యాంకు అధికారుల వేధింపులు ఎదురయ్యాయి. దాంతో పురుగుల మందు తాగిని రైతు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. నల్గొండ జిల్లా కనగల్లు మండలం జీ యడవల్లి గ్రామంలో రైతు గౌని వెంకన్నకు కో-ఆపరేటివ్ బ్యాంకులో రూ.1,60,000 రుణం ఉంది. ఈ రుణం మాఫీ అవ్వలేదు.. ఈ రుణాన్ని కట్టాలని బ్యాంకు అధికారులు 7 రోజుల క్రితం రైతు భూమిలో జెండాలు పాతారు. మళ్ళీ ఈ రోజు వచ్చి రుణం కట్టకుంటే ఊరిలో డప్పు సాటు వేస్తామని, పొలాన్ని స్వాధీనం చేసుకుంటామని వేధించారు. బ్యాంకు అధికారుల వేధింపులు తట్టుకోలేక మనస్తాపానికి గురైన రైతు వెంకన్న వరి చెనుకు కొట్టే పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు రైతును ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉంది.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ జిల్లా లో తేదీ 03-03-2025న మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను శ్రీ అనుదీప్ దుర్శెట్టి,ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ గారు, కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఇంజులరెడ్డి , సునీతజోసి, కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

తేదీ 6,7, & 8 లలో క్రీడలు మరియు సంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వ శారీరక విద్య కళాశాల (ఆట స్థలంలో )జరుగును

మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా మహిళా చైర్పర్సన్ ఇంజులా రెడ్డి పావని డాక్టర్ సునీత జోషి డాక్టర్ అమరావతి జ్యోతి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అసిస్టెంట్ అధ్యక్షులు, ఆశన్న , M.A. ఖాదర్ సెక్రెటరీ, శ్రీరామ్ జాయింట్ సెక్రెటరీ. జాయింట్ సెక్రటరీ జి వెంకటరమణారెడ్డి బీసీ వెల్ఫేర్ నుండి అపర్ణ సంధ్య. నాగలక్ష్మి స్నేహాలి. ఎమ్మార్వో సునీత తదితరులు పాల్గొన్నారు

# పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పూర్తి చేయాలి.

## అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.



**ప్రజాబలం ప్రతినిధి తేది.05.3.2025.ములుగు జిల్లా.**పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి., అధికారులతో సమావేశమై, రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు.

బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు.

అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.

రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని, రంజాన్ హెూలీ, ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు 5 వేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని, అలాగే అన్ని మండల కేంద్రము లలోని ఈద్గాలలోఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సి హెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్జ్ రహమతుల్లా బేగ్, హాజీ అబ్దుల్లాహ్ బిన్ ఆహ్మమద్ సయాద్ షకిల్, రియాజ్ మిర్జ, ఖుతుబద్దిన్, అబ్బుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భరిత గ్యాస్ సిలిండర్ల మార్పిడి





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 మార్చి 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు కార్యకర్తలు మొదలెట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్కు ప్రజల తరపున పూర్తి మద్దతు లభిస్తుందని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలుపుతూ సోమవారం ఉదయం పుప్పాలగూడ పరిధిలోని పెంటయ్య నగర్ 1 మరియు 2 ప్రాంతాల లోనీ ఇరుకుగా ఉన్న వీధి వీధికి తిరుగుతూ ప్రజాభిప్రాయ సేకరణలో అసంపూర్తిగా ఉన్న చిన్న పాటి రహదారులతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేని, కుప్పితొట్టిగా కుప్పలు కుప్పలుగా చెత్తాచెదరం పడి ఉండి దోమల బెడదతో తీవ్ర ఇబ్బందిగా ఉందనీ, మంచి నీటి సరఫరా కూడా సరీగా లెనందువలన ఇక్కట్ల పాలౌతున్నామని స్తానిక ప్రజలు తమ భాదలను ఏకరువు పెట్టినారు. ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానికంగా ఉన్న హెూటల్ కు సంబంధించిన చిమ్నీల ద్వారా వచ్చే వేడి ఆవిరి వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురి అవుతున్నారని మరియు అనుమతి లేకుండా వంట గ్యాస్ సిలిండర్ల మార్పిడి పెద్ద ఎత్తున చురుకుగా సాగుతుందన్న విషయం గమనించడం జరిగింది, అగ్ని మాపక వాహనము కూడా వెళ్ళలేని ఆ ఇరుకు సందుల్లో గ్యాస్ మార్పిడి వల్ల అనుకోని ప్రమాదం జరుగుతే అక్కడ నివసించే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న సంగతి గమనించి ఇట్టి విషయమై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం వాటిల్లక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ డిమాండు చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ఉపేందర్నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, కీర్తి లత గౌడ్, మాల్యాద్రి నాయుడు, బండమీది మల్లేష్, కిరణ్ యాలాల, కృష్ణ రాజీ, సుమనళిని, భాను చందర్, కందాట ప్రవీణ్, రమణ మూర్తి తది తరులు పాల్గొన్నారు.

# యునోస్కో గుర్తింపు పొందిన రామప్పకు విదేశీ పర్యాటకులు రాక.

## ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ప్రజాబలం ప్రతినిధి**
**తేది: 05.03.2025**
**ములుగు జిల్లా.**

యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని రామప్ప లో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతొ కలసి పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20 వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,
డి పి ఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి ధనరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జ్, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ కార్యాలయంలో హస్తకలలపై శిక్షణ కార్యక్రమం




**ప్రజా బలం ప్రతినిధి:** తేదీ:05.03.2025 ములుగు జిల్లా ములుగు జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఎస్ %ఉ% టి సిరి వాలంటరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా లోని మేదరి కులస్టులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేతి వృత్తులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హార్నమెంటల్ (బాంభో) సామాగ్రి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభించే విధంగా వస్తువులు తయారు చేయడం పై మధ్యప్రదేశ్ కి చెందిన ఇద్దరు ట్రయినలర్లు ద్వారా 30 మంది ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ పాల్గొని చేతివృత్తుల ద్వారా చేసే వస్తువులకు సమాజంలో విపరీతమైన ఆదరణ పెరిగిందని దీనిని మేదరకులస్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. దీనికోసం ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం జరుగుతుందని, దీంతో చేతి వృత్తుల వారికి సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వడంతో పాటు ఇక్కడ తయారు చేసిన వస్తువులను స్టాళ్ళ రూపంలో మార్కెట్లో అమ్మడం కోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్,ఎఫ్బిఓ శ్యామ్ సుందర్,శివ కృష్ణ తో పాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దండేపల్లి మండల బిజెపి శాఖ సంబరాలు





**మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 04** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలో బిజెపి బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలిపించిన సందర్భంలో దండేపల్లి మండలంలో బిజెపి కార్యకర్తలతో మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య మండల కార్యకర్తలు అదేవిధంగా తపస్సు యూనియన్ వాళ్ళతో కలిసి ఘనంగా బాంబులు పెల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల ప్రధాన కార్యదర్శి సీపిరిశెట్టి శ్రీనివాస్, కిసాన్,మోర్చ మండల అధ్యక్షులు వనపర్తి రాకేష్, మండల ఉపాధ్యక్షులు ముత్తే అనిల్ కుమార్,ముత్తినేని మల్లేష్,నెల్కి మల్లేష్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్,బీసీ మోర్చ మండల అధ్యక్షులు పిట్టల అశోక్,మాజీ ఉపసర్పంచ్ లు దుమ్మని సత్తయ్య,ముత్తే వెంకటేష్,లక్షెట్టిపేట మాజీ మండల అధ్యక్షుడు బొప్పు కిషన్,గ్రంథాలయ జిల్లా మాజీ డైరెక్టర్లు శీర్ల వెంకటేష్, సీనియర్ నాయకులు కిషన్, బూత్ అధ్యక్షుడు వేముల హరీష్,అడప సంతోష్ స్వర్గం శంకరయ్య, భూమేష్,కుంచె స్వామి,తితరులు పాల్గొన్నారు

# కబ్జా కోరల్లో పుల్కల్ గ్రామపంచాయతీ భూమి

**- అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమి**

**- ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి కొమ్ముకాస్తున్న పంచాయతీ కార్యదర్శి**



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 4( ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: పుల్కల్ మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్లో ఉన్న ఖాళీ స్థలంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఒన్న పురం కిట్టు. ఇతనికి తండ్రి లేదు, కనీసం గుంట భూమి కూడా లేదు, జీవనోపాధి కోసం మార్కెట్లో ఉన్న ఖాళీ స్థలంలో ఒక డబ్బాను పెట్టుకున్నాడు డబ్బా పెట్టుకున్న వారం రోజులు కాకముందే గ్రామపంచాయతీ కార్యదర్శి ఇరుగు పొరుగు వారి మాటలను విని అక్కడినుండి పోలీసుల సహాయంతో డబ్బును తొలగించటం జరిగింది, డబ్బాను తొలగించడమే కాకుండా దాన్ని రోడ్డుకి అడ్డంగా పెట్టారు, సదురు వ్యక్తి ఎందుకు నా డబ్బాను తొలగించవలసిన అవసరం వచ్చిందని కార్యదర్శిని అడుగగా, ఇది ప్రభుత్వ భూమి కాబట్టి ప్రభుత్వ భూముల్లో ఎవరు ఏదైనా చేసుకోవచ్చు అని పుల్కల్ కార్యదర్శి, పెత్తందారులకు కొమ్ముకాస్తూ నిరుపేదల పట్ల చిన్నచూపు చూడడం ఎంతవరకు సమంజసం అని డబ్బాయజమాని, ఒన్న పురం కిట్టు, కన్నీరు మున్నేరు పెట్టుకున్నాడు, ఇది ముమ్మాటికి పుల్కల్ గ్రామస్తులు రాజకీయాలు చేసి ఓ నిరుపేద వ్యక్తి చిరువ్యాపారం డబ్బాని పెట్టుకుంటే, గ్రామంలో చెలమణి అవుతున్న అధికార పార్టీ రాజకీయా నాయకులు, గ్రామ కార్యదర్శి తో కుమ్మకై గ్రామపంచాయతీ స్థలంలో పెట్టుకున్న డబ్బాను ఏ అధికారం తోటి ఎందుకు తొలగించవలసి వచ్చిందో కార్యదర్శి సంజాయిసి ఇవ్వాలని లేదా కూరగాయల మార్కెట్లో పెద్ద మోరి పైన ఉన్న డబ్బాలను పెట్టుకోవడానికి ఎవరు అనుమతించారో వెంటనే గ్రామ కార్యదర్శి స్పందించి అక్కడ ప్రభుత్వ స్థలంలో ఉన్న డబ్బాలను ఖాళీ చేయించాలని, లేనియెడల పంచాయతీ కార్యదర్శి పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు, అప్పటికి కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు...

# మెదక్ జిల్లాలోని న్యాయస్థానాల్లో లోక్ అదాలత్ .

## రాజీ మార్గమే రాచ మార్గము. సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ .




**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** జాతీయ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాలమేరకు ఈనెల 8 వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తెలిపారు.

మంగళవారం మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం. అని అన్నారు. అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం డదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు.

ఈ లోక్ అదాలత్లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, మరియు ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుంది. అని వివరించారు.

# రాజకీయాల కంటే వ్యక్తిత్వమే గొప్పదని నిరూపించిన ఆదర్శవ్యక్తి రాం రెడ్డి వెంకట్ రెడ్డి

## రాంరెడ్డి వెంకట్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి మార్చి 4 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం రాజకీయాల కంటే వ్యక్తిత్వ విలువలు ను గౌరవించే వ్యక్తి, నిక్కచ్చితమైన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం, నేటి రాజకీయాలకుదివంగత నేత రా%శీ% రెడ్డి వెంకట్ రెడ్డి ఆదర్శ వ్యక్తి అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో దివంగత నేత మాజీ మంత్రివర్యులు రా%శీ% రెడ్డి వెంకట్ రెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు పలువురు నేతలు వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ



ఈనాడు రాజకీయాలు ఎంతో కల్మషం అయినప్పటికీ రాజకీయాలు శాశ్వతం కాదు వ్యక్తిత్వ విలువలే ప్రధానమని నిరూపించడం వలన ఇప్పటికీ ప్రతి తండాలో ప్రతి హరిజనవాడలో, ప్రతి గుండెలో చిరస్థాయిగా రాంరెడ్డి వెంకట్ రెడ్డి నిలిచిపోయారని, తెలిపారు. కన్నతల్లికి కష్టమొచ్చినా ఓర్చుకుంటాను గాని కార్యకర్తలకు కష్టం వస్తే సహించను అనేవారని, మాటలతో కాకుండా చేతలతో, ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ కార్యకర్తలను, వెన్నంటి కాపాడుకున్న మహా వ్యక్తి



అని, తన జీవితకాలంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని వీడిపోని గుండె ధైర్యం గల వ్యక్తి రాంరెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, నాయకులు తోటకూరి శివయ్య, నల్లమోతు లక్ష్మయ్య గుజ్జర్లపూడి రాంబాబు, రా%శీ% రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ధరావత్ అనురాధ,కోటి, దొడ్డ వేణు, బట్టు నాగ బానోతు లాల, సిరిపురపు రవి, వీరస్వామి, మాలోత్ ప్రేమ్ కుమార్ పందుల రామ్మూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు

# - ఆల్ ది బెస్ట్

## - ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల శుభాకాంక్షలు

## - మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ .



**దుబ్బాక నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మెదక్ జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు ఆల్ ది బెస్ట్ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి

తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# చెరువులను సైతం వదలని మట్టి మాఫియా

## - అందిన కాడికి దోచుకుంటున్న మాఫియా

## - పట్టించుకోని అధికారులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 4** హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామం లో గత నాలుగు సంవత్సరాలగా కంచం గోవర్ధన్ అనే వ్యక్తి తన జెసిబి తో కనగర్తి లోని పెద్ద చెరువు, పిన చెరువు, రాయికుంట,మాటుకుంట చెరువులలోని మొరం, మట్టిని విచ్చలావిడిగా ఇతర గ్రామాలకు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నాడు. ఒక్కో ట్రాక్టరు మట్టిని అధిక ధరలకు అమ్ముకుంటూ గ్రామము లోని చెరువులను సర్వ నాశనం చేస్తున్నాడు.గతం లో ఇదే గోవర్ధన్ పైన కేసు నమోదు కావడం జరిగింది.ఐనా కూడా ఏ మాత్రం భయం లేకుండ అధికారులకు లంచం ఎర చూపిస్తూ తన మట్టి మాఫియాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నాడు. దీని వలన మత్య సంపద తగ్గడం తో పాటు చేపలు అనేక అనారోగ్యాల పాలు అవుతున్నాయి.అంతే కాకుండ చెరువులో జెసిబి తో లోతైన కందకాలు త్రవ్వడం వలన మూగ జీవాలు,మత్స్య కారులు,పశువుల కాపరులు ప్రమాదాలకు గురయ్యే ఆవకాశం ఉంది.ఇకనైనా ఈ మట్టి మాఫీయను అధికారులు అడ్డుకోక పోతే చెరువులు భావి తరాలకు అందకుండా పోయే అవకాశం ఉంది. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని కరీంనగర్ జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేశం అన్నారు

# శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మదర్శించుకున్న ప్రజాఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఉల్కుందాకారు



బంగారు మైసమ్మను దర్శించుకున్న ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఉల్కుండకర్, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలలో మేయర్ పదవిని తమ పార్టీ గెలుపు పొందాలని కోరుతూ శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో బి రోషన్, జి నరేందర్, ఏం పవన్ కుమార్, వి శ్రెయన్స్ చంద్ర, ఏం దుర్గేష్, జి శివ్ లాల్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ను కలిసిన ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 4 (ప్రజాబలం)** ఖమ్మం నూతన ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాసచారి ని కలసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సభ్యులు నాయకులు ఈ సందర్భంగా జిల్లా అధికారి మంచి పరిపాలన అందించాలని కార్మికులకు ఉద్యోగులకి శాంతి వాతావరణ%శీ% లో సేవలు అందించాలని అసోసియేషన్ నుండి సహకారము అందుతుందని తెలియజేసినార ఎస్ ఇ ని కలిసిన వారిలో కిరణ్ చక్రవర్తి హీరాలల్ శ్రీధర్ రామారావు రామకృష్ణ రవి పద్మ ప్రసాద్ తదితరులు ఉన్నారు

# డా॥ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ హాల్ ప్రారంభించిన

## శాసన సభ్యులు టీ.రాజాసింగ్,కార్పోరేటర్ డా॥ సురేఖ ఓం ప్రకాష్




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి**:గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గన్‌ఫౌండ్రీ డివిజన్ నవబత్‌పాడ్ బస్తీ డా॥ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ హాల్ గత మూడు సంవత్సరాల నుంచి కమీటీ హాల్ సమస్యలపై గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యులు టీ.రాజాసింగ్ గన్‌ఫౌండ్రీ డివిజన్ కార్పోరేటర్ డా॥ సురేఖ ఓం ప్రకాష్ ల దృష్టికి యువజన సంఘం కమిటీ అధ్యక్షులు కె.రాధాక్రిష్ణ కమీటీ సభ్యులు తీసుకుని వెళ్ళగా సానుకూలంగా స్పందించి కమీటీ హాల్ రెన్యువేషన్ కొరకు 10లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగినది.మంగళవారంనాడు నవబత్‌పాడ్ బస్తీ డా॥ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ హాల్ రెన్యువేషన్‌ను ప్రారంభోత్సవం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా శాసన సభ్యులు టీ.రాజాసింగ్ గన్‌ఫౌండ్రీ డివిజన్ కార్పోరేటర్ డా॥ సురేఖ ఓం ప్రకాష్ విచ్చేసి ప్రారంబించినారు.వారికి అంబేద్కర్ యువజన



సంఘం కమిటీతరుపున అధ్యక్షులు కమీటీ సభ్యులు బస్తీ వాసులు ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం

అధ్యక్షుడు:– వెంకటేశ్వరరావు.

మరియు

శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ చైర్మన్ పరాదల బాలకృష్ణ

కోరి రాధా కృష్ణ ఉపాధ్యక్షుడు:– జక్కల సందీప్

ప్రధాన కార్యదర్శి:– ఎన్ఎల్‌వి ప్రసాద్

సంయుక్త కార్యదర్శి:– గజాల శివశంకర్

కోశాధికారి:– మంతకోరి చంద్రకిశోర్

సాంస్కృతిక కార్యదర్శి:– జగ్గా భాను ఉదయ్ రాజ్

క్రీడా కార్యదర్శి:–జగ్గా భరద్వాజ్

ఆర్గనైజర్ సెక్రటరీ:–పిట్లా నరేష్, బొమ్మల హరికృష్ణ

కార్యనిర్వాహక సభ్యులు:–మాదుగుల అనిల్ కుమార్,తాలూకా శ్రీరామ్, కొర్రి యాదగిరి, ఎల్ల నర్సింగరావు,సిల్లం రాకేష్,కొత్త ఒమేష్,బసనోలావిజ్యందర్,గైన్ శ్రావణ్ కుమార్.టి.అనిల్ కుమార్ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడుబీసం

# వరిధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా మార్చి 04 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు వరిధాన్యం కొనుగోలు కొరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ముందస్తు ఏర్పాట్లు,చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల, భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,జిల్లా గ్రామీణాభివృద్ధి, బ్యాంకింగ్,పౌరసరఫరాలు,వ్యవసాయ,సహకార,రవాణా,మార్కెటింగ్ శాఖల అధికారులు,మెప్మా అధికారులతో కలిసి రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు, అధికారులతో యాసంగి 2024–25 వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.యాసంగి 2024–25 సంవత్సరానికి గాను గ్రేడ్ ఎ రకానికి 2 వేల 320 రూపాయలు,సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు.వేసవి అయినందున నీడ,త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు ఓ.ఆర్.ఎస్.మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని తెలిపారు.తూకము చేయడానికి వినియోగించే కాంటా,బాట్లు,తేమ శాతాన్ని పరిశీలించే మాయిశ్చర్ మీటర్,గన్నీ సంచులు సమకూర్చుకోవాలని,

అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించుకోవడానికి అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ధాన్యం తూకం చేయడానికి ముందే సంబంధిత రైతు వద్ద నుండి కూపన్,బ్యాంక్ పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,పట్టాదారు,పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని,ఇట్టి వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి ధాన్యం కొనుగోలు చేసి రశీదు జారీ చేయాలని తెలిపారు.సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతులు విక్రయించనున్న సన్నరకం ధాన్యానికి వ్యవసాయ విస్తరణాధికారి ధృవీకరణ పత్రం అందించాలని తెలిపారు. కొనుగోలు,వివరాలను తప్పనిసరిగా రిజిష్టర్లో నమోదు చేయాలని తెలిపారు.కేంద్రానికి వచ్చిన గన్నీ సంచులను సరి చూసుకొని రిజిష్టర్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు.వరిధాన్యం కొనుగోలు వివరాలను ప్రతి రోజు ట్యాబ్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.రైతులు కల్లాలలో ధాన్యాన్ని ఆరబెట్టి తప్ప,తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలించుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియకు కావలసిన తూకం యంత్రాలు,తేమ శాతం మీటర్లు,ప్యాడీ క్లీనర్లు,టార్పాలిన్ల కొరకు టెండర్లు ఆహ్వానించి కొనుగోలు చేయాలని తెలిపారు.వ్యవసాయ శాఖ పరిధిలో సన్నరకం,దొడ్డురకం గుర్తించి ధృవీకరణ పత్రం అందించాలని, పంట కోత సమయంలో హార్వెస్టర్ నియంత్రణ వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టాలని తెలిపారు. తూనికలు,కొలతల శాఖ ద్వారా పరీక్షించబడి ధృవీకరించబడిన తూకం యంత్రాలను మాత్రమేకొనుగోలు ప్రక్రియలో వినియోగించాలని,కొనుగోలు కేంద్రాలలో మాన్యువల్ తూకం జరుగకుండా డిజిటల్ తూకం యంత్రాల ద్వారా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో 92 కొనుగోలు కేంద్రాలు,డి.సి.ఎం.ఎస్.ఆధ్వర్యంలో 67 కొనుగోలు కేంద్రాలు,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 150 కొనుగోలు కేంద్రాలు,మెప్మా ఆధ్వర్యంలో 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి,సి.ఎం.ఆర్. డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు.ప్యాడీ క్లీనర్లు అవసరమైన చోట ఏజెన్సీల ఆధ్వర్యంలో విద్యుత్ సౌకర్యం లేని కొనుగోలు కేంద్రాలలో తాత్కాలిక మీటర్లు ఏర్పాటు చేసుకొని వినియోగించాలని తెలిపారు.గన్నీ సంచుల నిర్వహణ పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా, వ్యవహరించాలని తెలిపారు. బెల్లంపల్లి, చెన్నూర్ ప్రాంతాలలో వరిధాన్యం పంట కోత ఆలస్యంగా ఒకేసారిగా వచ్చే అవకాశం ఉన్నందున రవాణా ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ,జిల్లా మార్కెటింగ్ అధికారి షహబొద్దీన్,జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి,రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నల్మాసు కాంతయ్య,చిలువేరు వైకుంఠం,చిలువేరు శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్యూర్ ఆర్థో ఆసుపత్రి తనిఖీ

## మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 4:** పీసీపీఎండీటీ చట్టం అమలు పర్యవేక్షణలో భాగంగా వాయుపురి లోని ప్యూర్ ఆర్థో ఆసుపత్రి మరియు శ్రీ రక్షా ఆసుపత్రిని అందులోని స్కాన్ యంత్రాలను తనిఖీ చేశారు.

ఈ తనిఖీ సందర్భంగా, డా. ఉమా గౌరి నమోదిత ధృవపత్రాలు , ఫార్మ్ ఎఫ్ నమోదు (ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ సమర్పణలు) సహా పీసీపీఎండీటీ చట్ట నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ జరుగుతున్నదాని పరిశీలించారు.

అంతేకాకుండా, అవసరమైన రికార్డులు, ప్రదర్శనా పట్టికలు, అనుమతి పత్రాలు పరిశీలించడంతో పాటు, సంబంధిత రేడియాలజిస్టు సంతకంతో ఫార్మ్ ఎఫ్ ఉండేలా నిర్ధారించారు.

ఈ సందర్భంగా డా. ఉమా గౌరి పీసీపీఎండీటీ చట్టం ప్రకారం అన్ని అవసరమైన పత్రాలను కనీసం రెండు సంవత్సరాలు భద్రపరచడం తప్పనిసరి అని తెలిపారు. గర్భనిర్ధారణ పద్ధతుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.

# విద్యార్థులు వార్షిక పరిస్థితుల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

## తహసిల్దార్ దిలీప్ కుమార్



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 04 : పదవ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో శ్రద్ధగా చదువుకొని ప్రథమ శ్రేణిలో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలని తాసిల్దార్ దిలీప్ కుమార్ సూచించారు.పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలుర పాఠశాల కళాశాలలో సోమవారం రాత్రి పాఠశాలను సందర్శించి బస చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కాసేపు మాట్లాడారు.సిలబస్ విషయాలను తెలుసుకుని,వార్షిక పరీక్షల కోసం ఏ విధంగా సన్నద్ధమవుతున్నారని తెలుసుకొని వారికి పలు సలహాలు సూచనలు అందజేశారు. విద్యార్థులతో దాదాపు రాత్రి 12 గంటల వరకు ముచ్చటించారు. విద్యార్థులు అడిగిన పలు సమాధానాలకు జవాబులు చెప్పారు.అంతేకాకుండా తాసిల్దార్ సైతం పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలను అడిగి విద్యార్థుల నుండి రాబట్టారు. పేద కుటుంబాల విద్యార్థుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గురుకులాలు ఏర్పాటు చేసిందని పేద విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో రాణించి తల్లిదండ్రులతోపాటు గురువులకు పేరు తీసుకురావాలన్నారు. ముందుగా విద్యార్థుల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండడం నాకు తెలుసు అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం సైతం మంచి పౌష్టికరమైన భోజనాన్ని అందించడంతోపాటు,నాణ్యత కలిగిన విద్యను కూడా అందించడం గమనార్హం అన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి బస చేశారు.ఉదయాన్నే వంటశాలలోకి వెళ్లి విద్యార్థులకు అందించే బియ్యంతో పాటు పప్పు, కూరగాయలు పరిశీలించారు ఉదయం 5 గంటలకే నిద్రలేచివిద్యార్థుల వ్యాయామతీరును పరిశీలించి,అల్పాహారం చేసి వెళ్లిపోయారు.ఆయన వెంట ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్ ఉన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో ఆశ కార్యకర్తల పాత్ర




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 4**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి పి హెచ్ సి మల్కాజిగిరి మరియు పి హెచ్ సి బాలానగర్ లో నిర్వహించిన ఆశా డే సమావేశం లో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఆశా కార్యకర్తల పాత్రను మరింత బలపరచడం మరియు ప్రాథమిక ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అమలు చేయడం అనే అంశాలపై చర్చించబడింది.

ఈ సందర్భంగా డా. ఉమా గౌరి ఆశా కార్యకర్తల తో సంపాదిస్తూ,

తల్లీ–శిశు ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్రను మరింత ప్రభావవంతంగా అమలు చేయాలని సూచించారు.

నియమిత గర్భవీక్షణ పరీక్షలు, సంస్థాగత ప్రసవాల ప్రోత్సాహం, నూతన జన్మించిన శిశువుల ఆరోగ్య పర్యవేక్షణ చేయడం ఎంత ముఖ్యమో వివరించారు.

పోషకాహారం, ఐరన్ సప్లిమెంటేషన్, అనీమియా నివారణ పై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల నియంత్రణ లో భాగంగా హైపర్‌టెన్షన్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి, అవసరమైన వారికి తగిన రిఫరల్ సేవలు అందించాలి అని తెలిపారు.

మహిళల మాసిక శుభ్రత, కుటుంబ నియంత్రణ విధానాలు పై అవగాహన కల్పించాలని సూచించారు.

అదనంగా,ఇంటర్మీడియట్ మరియు ఎస్ ఎస్ సి పరీక్షల సమయంలో విధులు సమయానికి నిర్వహించడం మరియు నివేదికలను సమర్పించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు.

అలాగే, అన్ని పరీక్ష కేంద్రాల్లో ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ సరిపడా నిల్వలో ఉంచి, అవసరమైన విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలి అని సూచించారు.

ప్రాథమిక ఆరోగ్య సేవలందించడంలో ఎన్ఎంల మరియు ఆశా కార్యకర్తల సేవలను కొనియాడుతూ, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా వారు అంతులేని కృషి కొనసాగించాలి అని డా. ఉమా గౌరి తెలిపారు

# ఆర్థిక సహాయం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 04 :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశానుసారం మేరకు 10,000/– రూపాయల ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగ భూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందించడం జరిగింది,మంగళవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...గ్రామ పంచాయితీ కి చెందిన మాజీ సర్పంచ్ కమటం స్వామి(రాజన్న)ఆరోగ్యం బాగాలేక ఆర్థికంగా ఇబ్బంది వుంది అని చెప్పడంతో కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశానుసారం లక్షెట్టిపెట ముఖ్య నాయకులైన చెల్లా నాగభూషణం ఆధ్వర్యంలో రూపాయిలు10,000 రూపాయిలు ఆర్థిక సాయం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com